Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మా పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 178 | హైదరాబాద్ | శుక్రవారం 22 మే 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



# డిజిటల్ బీఆర్ఎస్!

## సభ్యత్వ నమోదుకు ప్రత్యేక యాప్

## ఇంచార్జిల నియామకం

## కేసీఆర్ ప్రత్యేక కార్యాచరణ

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

బీఆర్ఎస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి భారీ స్థాయిలో శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రత్యేక ఇన్‌ఛార్జిలను నియమిస్తూ పార్టీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈసారి సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించేందుకు బీఆర్ఎస్ ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. పార్టీ కార్యకర్తలు, నాయకులు సులభంగా సభ్యత్వ నమోదు చేయడానికి ఆధునిక సాంకేతికతను వినియోగించనున్నారు. ఇందు కోసం తెలంగాణ భవన్‌లో నియోజకవర్గ ఇన్ ఛార్జిలకు ఐటీ నిపుణుల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ

- మిగతా 2వ పేజీలో




చేతకాని మీ సర్కారు నిర్వాకం వల్ల తెలంగాణ వ్యాప్తంగా ఏ మూలన చూసినా ఈరోజు రైతులు నిత్యం ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలతో హోరెత్తిస్తున్నారు. పంట అమ్ముకుందామనే ఆశతో వచ్చిన రైతులు రోజుల తరబడి పడిగాపులు పడలేక కొనుగోలు కేంద్రాల్లోనే గుండెపగిలి కుప్పకూలుతున్నా మీ సర్కారుకు చీమకుట్టినట్టు కూడా లేదు. 70 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టడంలో మీకున్న శ్రద్ధలో ఒక్క శాతం రైతులపై పెట్టి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదు.

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## రైతుల ప్రాణాలు పోతున్నా..

# పంటలు కొనరా?

### ఎన్నాళ్లీ మొద్దునిద్ర ముఖ్యమంత్రి??

### క్యాబినెట్ మీటింగ్‌లోనైనా కళ్ళు తెరవండి..!!

### సీఎంకు రాసిన లేఖలో కేటీఆర్

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)



ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని తీవ్రస్థాయిలో పేర్కొన్నారు. ఈ మేరకు కేటీఆర్.. గురువారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. లేఖ పూర్తి పాఠం.. తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదిన్నరేళ్లపాటు కొండంత ధైర్యంతో బతికిన అన్నదాత

- మిగతా 2వ పేజీలో



# కొత్త సంస్కరణలను తెద్దాం

### ప్రజల జీవన ప్రమాణాల మెరుగు కోసం చర్చలు

### శతవసంత స్వాతంత్ర్య దినోత్సవాల కల్లా సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవ్వాలి

### మంత్రి మండలి సమావేశంలో ప్రధాని దిశానిర్దేశం

### నాలుగున్నర గంటలపాటు సాగిన కేబినెట్ భేటీ

న్యూఢిల్లీ: దేశం శత వసంత స్వాతంత్ర్య దినోత్సవాలు చేపట్టే 2047 ఏడాదికల్లా సర్వతోముఖాభివృద్ధి సాధనే లక్ష్యంగా కీలక మంత్రిత్వ శాఖలు సమిష్టిగా ముందుకు సాగాలని ప్రధాని నరేంద్ర మోదీ దిశానిర్దేశంచేశారు. ఇందుకు నాలుగున్నర గంటలపాటు సుదీర్ఘంగా సాగిన కేంద్ర మంత్రిమండలి సమావేశం వేదికగా నిలిచింది. ఢిల్లీలోని ప్రధానమంత్రి నూతన కార్యాలయం (సేవా తీర్థ)లో గురువారం సాయంత్రం ఐదు గంటలకు ప్రధాని మోదీ అధ్యక్షతన

- మిగతా 2వ పేజీలో



# పుల్వామా దాడి మాస్టర్‌మైండ్ బుర్హాన్ హతం

### పీవోకేలో మట్టుపెట్టిన గుర్తుతెలియని ముఠా

### పైచదువుల పేరుతో 2017లో పాక్‌కు నిందితుడు

### అల్‌బదర్ ఉగ్రవాద సంస్థలో చేరిక..

### కశ్మీర్ యువతకు బ్రెయిన్‌వాష్

### 2019లో పుల్వామా పేలుడు పదార్థాలు సరఫరా

### భారత నిఘా వర్గాలు

### గాలిస్తుండగా ఓ ముఠా చేతిలో హత్య

-2లో

# భానుడి భగభగ.. ప్రజలు విలవిల



## ఉదయం 10 గంటలకే నిర్మానుష్యం గా రోడ్లు

### షాప్‌లు బంద్ బెంబేలెత్తుతున్న వీధి వ్యాపారులు

ఖమ్మం టౌన్/ఖమ్మం, మే 21 (ప్రజాతీర్పు): సూర్యభగవానుడు నరసింహా అవతారమెత్తాడు.. ప్రజలపై సూర్యాగ్రరూపం చూపిస్తున్నాడు.. మునుపెన్నడూ లేని విధంగా భూమి పై ఆక్రోశంతో అగ్నిఘోలం చూపిస్తున్నట్లు మంటలు మండిస్తున్నాడు.. ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ ఈ ఏడాది బానుడు భగభగ మండిపోతున్నాడు. గత నాలుగు రోజులుగా భానుడి ప్రతాపానికి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. దీంతో తెల్లవారుజామున నుంచి ఎండ తన ప్రభావం చూపిస్తోంది. మధ్యాహ్నం 12గంటల నుంచి అగ్ని గోళంను తలపిస్తోంది. ఈ ఏడాది రికార్డు స్థాయిలో ఎండలు

- మిగతా 2వ పేజీలో

## బీజేపీని బీట్ చేసిన

# కాక్రోచ్ జనతా పార్టీ!

### కమలం ఫాలోవర్లను దాటేసి సంచలనంగా మారిన ఇన్‌స్టా పేజీ

### 10.8 మిలిమన్ల ఫాలోవర్లు.. సీజే వ్యాఖ్యల నుంచి పుట్టుక

### ఐదు అంశాలపై ఫోకస్.. ఇదీ జెన్‌జెడ్ సత్తా అంటున్న పరిశీలకులు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

సోషల్ మీడియాలో ప్రస్తుతం ఓ పొలిటికల్ సెటైరికల్ పేజీ సంచలనంగా మారింది. అదే 'కాక్రోచ్ (బొద్దింకల) జనతా పార్టీ'... చాలా మంది ఇందుకు సంబంధించి తెగ వెతికేయడంతో పాటు, వివరాలను తెలుసుకునేందుకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఆ పేజీని ఫాలో అవుతున్నారు. ఈ క్రమంలోనే కాక్రోచ్ జనతా పార్టీ ఇన్‌స్టాగ్రామ్ పేజీకి భారీగా ఫాలోవర్లు వచ్చి చేరారు. ఎంతలా అంటే, ఇన్‌స్టాగ్రామ్‌లో కాక్రోచ్ జనతా పార్టీ పేజీ ఫాలోవర్ల సంఖ్య... బీజేపీ అధికార ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌కు ఉన్న ఫాలోవర్ల సంఖ్యను దాటేసింది. ఇదంతా కూడా కేవలం కొద్ది రోజుల వ్యవధిలోనే కావడం గమనార్హం. ఇందుకు సంబంధించిన వివరాలతో పాటు "కాక్రోచ్ జనతా పార్టీ"ని ఎవరు నడుపుతున్నారు? దీనిని ఎందుకు ప్రారంభించారు?, వారి అసలు లక్ష్యమేమిటనే వివరాలు తెలుసుకుందాం.. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఇన్‌స్టాగ్రామ్‌లో 10.8 మిలియన్ల ఫాలోవర్లను దాటింది. తద్వారా ఫాలోవర్ల సంఖ్యలో భారతీయ జనతా పార్టీ అధికారిక ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌ను అధిగమించింది. మే 21 ఉదయం నాటికి బీజేపీ అధికారిక ఇన్‌స్టాగ్రామ్ పేజీ సుమారు 8.7 మిలియన్ల ఫాలోవర్లు

- మిగతా 2వ పేజీలో






-2లో

# రాష్ట్రానికి 5,681 కోట్లు

### యూసీఎఫ్ నిధులకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

### మూడు ప్రతిపాదనలకూ అపెక్స్ కమిటీ ఆమోదం

### వరంగల్‌కు రూ.4,674 కోట్లు, కరీంనగర్‌కు రూ.840 కోట్లు

### ఖమ్మం-కరీంనగర్ కారిడార్ డిజిటల్ గవర్నెన్స్‌కు 166 కోట్లు

### పట్టుపట్టి సాధించుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్

## కార్మికులకు శుభవార్త

# కనీస వేతనాల పెంపు

### జూన్ 1 నుంచి అమలు

### మూడు జోన్లు: జోన్-1 మున్సిపల్ కార్పొరేషన్లు, జోన్-2 మున్సిపాలిటీలు, జోన్-3 గ్రామీణ ప్రాంతాలు

### కార్మికుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నామని వెల్లడి

### కేసీఆర్ నిర్లక్ష్యం వల్లే కార్మికులు పదేళ్లు నష్టపోయారు

### త్వరలోనే ఒక అద్భుతమైన 'గల్ఫ్ పాలసీ'ని తీసుకురాబోతున్నాం: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, మే 21 (ప్రజాతీర్పు): తెలంగాణలోని లక్షలాది మంది కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో శ్రామికుల కనీస వేతనాలను భారీగా పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారికంగా ప్రకటించారు. పెంచిన ఈ కొత్త వేతనాలు వచ్చే జూన్ 1 నుంచే అమల్లోకి రానున్నాయని తెలిపారు. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులతో కలిసి మీడియాతో మాట్లాడారు. వేతనాల సవరణ కోసం రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించినట్లు చెప్పారు. ఇందులో జోన్-1 కింద మున్సిపల్

- మిగతా 2వ పేజీలో

# డిజిటల్ బీఆర్ఎస్!

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం జిల్లా పార్టీ కార్యాలయాల్లో పార్టీ ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిల ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నారు. పోలింగ్ బూత్‌కు ఇద్దరు కార్యకర్తలు చొప్పున ఎంపిక చేసి వారంరోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. దీంతో గ్రామ, వార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు వేగంగా జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో పార్టీ కేడర్‌ను మళ్లీ చైతన్యపరిచే దిశగా బీఆర్ఎస్ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సభ్యత్వ నమోదు ద్వారా కార్యకర్తలతో నేరుగా అనుసంధానం పెంచుకోవడం, పార్టీ నిర్మాణాన్ని పునర్వ్యవస్థీకరించడం, యువతను పార్టీలోకి ఆకర్షించడం లక్ష్యంగా కనిపిస్తోంది. డిజిటల్ సభ్యత్వ నమోదు శిక్షణ పూర్తయిన వెంటనే సభ్యత్వ పునరుద్ధరణ కార్యక్రమాన్ని స్వయంగా కేసీఆర్ ప్రారంభించే అవకాశముంది. రాబోయే రాజకీయ సమీకరణాలను దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీ సంస్థాగత బలోపేతంపై దృష్టి సారించినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# భానుడి భగభగ.. ప్రజలు విలవిల

(మొదటి పేజీ తరువాయి)

మండిపోతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 48డిగ్రీల ఉష్ణోగ్రతలతో బానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. గతేడాది 40డిగ్రీలతో ఆగిపోయిన ఎండలు, ఈ ఏడాది ఉగ్ర రూపాన్ని చూపిస్తున్నాయి. ఖమ్మం పట్టణం లో 44 డిగ్రీల నుండి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదవుతుంది.

**ఒక వైపు ఎండ.. మరో వైపు ఉక్కపోత..**

ఒక వైపు ఎండ, మరో వైపు ఉక్కపోత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఉదయం 7గంటల నుంచి రాత్రి 6గంటల వరకు ఎండు తీవ్రత ఎక్కువగా ఉండగా, 24గంటల పాటు ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రోజంతా చెమటలతో అల్లాడిపోతున్నారు. ప్రజలు, చిరు వ్యాపారులు, ముఖ్యంగా డ్రైవర్లు బెంబెలెత్తు తున్నారు. ఎండు, ఉక్కపోతకు కూలర్లు, ఏసీలు పనిచేయడం లేదు.

ఎండ తీవ్రతకు ప్రజలు వణికిపోతున్నారు. ఉదయం 10 గంటలకు రోడ్లు కాళీ అవుతున్నవి. వీధి వ్యాపారాలు వారి వారి వ్యాపారాన్ని బంద్ చేసి, వారి వ్యాపార సామాగ్రికి జాబు కాగితాలతో కప్పి ఇళ్లకు వెళ్తున్నారు. రోడ్లన్నీ 10 గంటలకే ఖాళీ అవుతుండటముతో కొన్ని షాప్ ల వారు కూడా 11 గంటలకు షాప్ లను బంద్ చేసి ఇంటికి వెళ్తున్నారు. చిన్న పిల్లలు, పెద్ద వారు ఈ వేడి గాలులకు, ఊక్క పోతకి తట్టుకోలేక పోతున్నారు. సాయంత్రం 7 గంటలకు కూడా వేడి గాలులు తగ్గడం లేదు. ఇక బిల్డింగ్ కార్మికులు, రోజు వారి పనులు చేసికొనే వారి పరిస్థితి అత్యంత దారుణం. గతంలో కూడా మేము బిల్డింగ్ పనులు చేసాము, కానీ ఎన్నడూ ఇంత వేడి చూడలేదు అని అంటున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని మాకు ఇంట్లో వుంటే పూట ఎలా గడుస్తుందని రోజు వారి పనులు చేయనుకోనే వారు బిల్డింగ్ కార్మికులు అంటున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు వుండి అమ్ముకొంటేనే మా ఇల్లు గడుస్తవి, ఈ ఎండల వలన 10 గంటలకే ఇళ్లకు వెళ్లి మళ్ళీ సాయంత్రం వస్తున్నాము, మా వ్యాపారాలు సగానికి సగం తగ్గావని, రెండు సార్లు ఇళ్లకు వెళ్ళటంతో ఖర్చులు కూడా పెరిగావని వీది వ్యాపారాలు చెబుతున్నారు. ఎండల తీవ్రత మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉందని ప్రజలేవ్వరు బయటకు రావోద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నాయి. రాబోయే రోజుల్లో మరింత ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉందని, అవసరముంటేనే బయటకు రావాలని అధికారులు చెబుతున్నారు.

తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఇంట్లో నుంచి బయటకు వెళ్ళవద్దని ప్రభుత్వం ప్రజలను హెచ్చరించింది. ఊరి ప్రయాణాలు రద్దు చేసుకోవాలని సూచించారు. అయితే ఎండలు తగ్గాలని ప్రజలు దేవుడ్ని జనం ప్రార్థిస్తున్నారు.. మరీ రాబోయే రోజుల్లో ఎండ తీవ్రత పెరుగుతుందా..,? తగ్గుతుందా..? వేచి చూడాల్సిందే..?

# బీజేపీని బీట్ చేసిన కాక్రోచ్ జనతా పార్టీ!

(మొదటి పేజీ తరువాయి)

ఉండగా, కాంగ్రెస్ ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌కు దాదాపు 13.2 మిలియన్ల ఫాలోవర్లు ఉన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా కు సుమారు 1.9 మిలియన్ల ఫాలోవర్లు ఉన్నారు. అయితే కాక్రోచ్ జనతా పార్టీని ఫాలో అవుతున్న వారిలో యువతే అధికంగా ఉన్నారు. అయితే సోషల్ మీడియాలో కాక్రోచ్ జనతా పార్టీ పేరుతో ఉన్న పొలిటికల్ సెటైరికల్ పేజీకి ఒక్కసారిగా ఈ స్థాయిలో ఇన్‌స్టాలో ఫాలోవర్స్ రావడంతో దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ వేదికను మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌కు చెందిన 30 ఏళ్ల అభిజీత్ దీప్కే సృష్టించారు. ఈయన ఇటీవలే అమెరికాలోని బోస్టన్ విశ్వవిద్యాలయం నుండి పబ్లిక్ రిలేషన్స్‌లో తన మాస్టర్స్ డిగ్రీని పూర్తి చేశారు. అభిజిత్ దీప్కే తనను తాను కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడినిగా అభివర్ణించుకుంటున్నారు. ఆ పేజీ ఇన్‌స్టాగ్రామ్ బయోలో... "యువత యొక్క, యువత చేత, యువత కోసం నడిచే ఒక రాజకీయ వేదిక" అని పేర్కొన్నారు.

**సీజేఐ వ్యాఖ్యల తర్వాత మొదలైన వేదిక...**

అభిజీత్ దీప్కే ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లడానికి ముందు, ఆయన ఆమ్ ఆద్మీ పార్టీ సోషల్ మీడియా బృందంలో వాలంటీర్‌గా పనిచేశారని సమాచారం. అయితే ఇటీవల సుప్రీం కోర్టులో ఓ కేసు విచారణ సందర్భంగా విచారణ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సోషల్ మీడియాలోని యువ భారతీయులను "బొద్దింకలు", "పరాన్నజీవులు"తో పోలుస్తూ వ్యాఖ్యలు చేశారనే వార్తలు వచ్చాయి. అయితే దీనిపై సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఇది మే 16న ఒక సెటైరికల్ ఉద్యమానికి దారితీసింది. నిరుద్యోగ యువతపై తాను చేసిన బొద్దింకల వ్యాఖ్యపై విమర్శలు వెల్లువెత్తిన తర్వాత సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మే16న ఒక వివరణ జారీ చేశారు. ఒక పనికిమాలిన కేసు విచారణ సందర్భంగా తాను మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను మీడియాలోని ఒక వర్గం వక్రీకరించిందని అన్నారు. ఆ తీరు చదివి తాను బాధపడ్డానని ఆయన చెప్పారు.

**కాక్రోచ్ జనతా పార్టీకి ఏం కావాలి?**

నిరుద్యోగం, పేపర్ లీక్‌లు, సంస్థాగత జవాబుదారీతనం, మీడియా స్వాతంత్ర్యం వంటి సమస్యలపై దృష్టి సారించిన యువత నడిపించే వ్యంగ్య రాజకీయ ఉద్యమంగా ఈ వేదిక తనను తాను ప్రదర్శించుకుంటుంది. కాక్రోచ్ జనతా పార్టీ వెబ్‌సైట్‌లో ఐదు సూత్రాల అజెండా ఉంది, అందులో ఏం ఉన్నాయంటే.... ప్రధాన న్యాయమూర్తులకు పదవీ విరమణ తర్వాత రాజ్యసభ సీట్లు లేదా బహుమతులు ఉండకూడదు. చట్టబద్ధమైన ఓట్లను తొలగించినందుకు ఎన్నికల కమిషనర్లను యూఏపీఏ కింద అరెస్టు చేయడం. మహిళలకు 50 శాతం రిజర్వేషన్, వారికి కేబినెట్ పదవులలో సగం స్థానాలు ఇవ్వాలి. అంబానీ, అదానీలకు చెందిన హౌస్ మీడియా లైసెన్సులను రద్దు చేయడం. కాక్రోచ్ జనతా పార్టీ సోషల్ మీడియాలో ఆదరణ పొందడమే కాకుండా... రాజకీయ నాయకుల దృష్టిని కూడా ఆకర్షించింది. పలువురు ప్రతిపక్ష నాయకులు ఆన్‌లైన్‌లో ఈ ఉద్యమంపై స్పందించడం లేదా మద్దతు ఇవ్వడం చేస్తున్నారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా తదితరులు సోషల్ మీడియాలో ఈ ట్రెండ్‌ను మరింతగా వ్యాప్తి చేశారు.

# రైతుల ప్రాణాలు పోతున్నా.. పంటలు కొనరా?

(మొదటి పేజీ తరువాయి)

ఇవాళ అత్మవిశ్వాసం కోల్పోయి రోడ్డున పడ్డాడు. ఆరు దశాబ్దాల పాటు పడ్డ కష్టాలు శాశ్వతంగా తీరిపోయాయని సంబరంగా సాగుచేసుకుంటున్న రైతు నోట్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మట్టి కొట్టింది. రైతుకు రక్షణగా కేసీఆర్ గారు అమలుచేసిన ఒక్కో పథకానికి గత రెండేన్నరేళ్లుగా పాతరేసిన మీరు మీ చేతకానితనంతో అన్నదాత వెన్నువిరిచారు. ఇవాళ మీ అరాచక పాలన ఆనవాళ్లు పరాకాష్టకు చేరాయి. అష్టకష్టాలు పడి పండించిన పంటను కొనే దిక్కులేక రెండునెలలుగా రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆర్థనాదాలు చేస్తున్నారు. చేతకాని మీ సర్కారు నిర్వాకం వల్ల తెలంగాణ వ్యాప్తంగా ఏ మూలన చూసినా ఈరోజు రైతులు నిత్యం ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలతో హోరెత్తిస్తున్నారు. పంట అమ్ముకుందామనే ఆశతో వచ్చిన రైతులు రోజుల తరబడి పడిగాపులు పడలేక కొనుగోలు కేంద్రాల్లోనే గుండెపగిలి కుప్పకూలుతున్నా మీ సర్కారుకు చీమకుట్టినట్టు కూడా లేదు. 70 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టడంలో మీకున్న శ్రద్ధలో ఒక్క శాతం రైతులపై పెట్టి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదు. మీ కుర్చీని కాపాడుకోవడానికి ఢిల్లీకి మూటలు మోయడం తప్ప రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనాలన్న సోయి మాత్రం మీలో కనిపించడం లేదు. పెట్టుబడి సాయాన్ని వరుసగా నాలుగు సార్లు ఎగ్గొట్టినా, యూరియా కష్టాల పాలుజేసినా రైతులు అన్నింటినీ దిగమింగి పండించిన ఏ పంటను మీ ప్రభుత్వం కొనుగోలు చేసిన పాపాన పోలేదు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద దాదాపు పదిమంది రైతులు వడదెబ్బకుతోడు సర్కారు చేసిన ద్రోహానికి తమ నిండు ప్రాణాలు కోల్పోయారు. అయినా కనీసం ఒక్కసారైనా మీరు ఏ ఒక్క కొనుగోలు కేంద్రం వైపు కన్నెత్తి చూసిన దాఖలా లేదు. అందుకే రైతులు మరో మార్గం కనిపించక, ఇంతకాలం కంటిపాపలా పెంచుకున్న పంటను తమ చేతులతోనే తగలబెట్టుకుంటున్నారు. ఇవాళ తెలంగాణలోని రోడ్లపై కాలిబూడిదవుతున్న ధాన్యం కుప్పలు మీ అసమర్థతకు ప్రత్యక్ష సాక్ష్యాలు. గత రెండు నెలలుగా రాష్ట్రంలో నిరసనలో పాల్గొనని రైతు లేడు, రాస్తారోకో జరగని రహదారి లేదు. ఈ 30 నెలల్లోనే సమైక్యరాష్ట్రం నాటి సకల కష్టాల్లో మళ్లీ రైతులను ముంచెత్తారు. ఇన్నాళ్లు సంతోషంగా సాగిన సాగును కన్నీటి సేద్యంగా మార్చారు. కష్టాల్లో కొట్టమిట్టాడుతున్న తెలంగాణ రైతుల కన్నీళ్లతో ఖాళీగా ఉన్న రిజర్వాయర్లు నిండేలా ఉన్నాయి. పగలూ రాత్రి ప్రజాసంపదను దోచుకోవడంపై తప్ప పరిపాలనపై మీకు కనీస పట్టులేకపోవడం అన్నదాతకు శాపంగా మారింది. విలువైన భూములను తెగనమ్మి వేలకోట్లు దోచుకోవాలన్న ఉత్సాహం తప్ప రైతుల పంటలను కొనాలన్న ధ్యాస మీలో ఏమాత్రం కనిపించడం లేదు. రోడ్లపై జరుగుతున్న నిరసనలనుంచి తప్పించుకునేందుకు, మీ మంత్రులు హెలికాప్టర్ లో షికార్లు కొడుతున్నారు. చివరికి మీ సొంత నియోజకవర్గం కొడంగల్ లో కూడా రైతులు రోడ్డెక్కి దుమ్మెత్తి పోసే దుస్థితి వచ్చిందంటే, సాగు ఎంతటి సంక్షోభాన్ని ఎదుర్కొంటుందో అర్థం చేసుకోవచ్చు. వరంగల్ నుంచి ఖమ్మం దాకా అనేక జిల్లాల్లోని కొనుగోలు కేంద్రాల్లో రోజుకు కనీసం ఒక్కటంటే ఒక్క లారీ లోడ్ కూడా ఎత్తడం లేదు. ఇక అడపా దడపా చేసే కొనుగోళ్లలోనూ ఒక్కోచోట 10 కిలోలకు పైగా తరుగుతీస్తే ఇక రైతులకు మిగిలేదేంటో మీరే సమాధానం చెప్పాలి. చివరికి గన్నీ బ్యాగు కోసం రైతులే 50 రూపాయల చొప్పున డిపాజిట్ చేసే దుస్థితి తెచ్చినందుకు మీరు, మీ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బోనస్ ఇచ్చే ముఖం మీ సర్కారుకు ఎలాగూ లేదని ఇప్పటికే తేలిపోయింది. చివరికి పంట కొనుగోలు కూడా చేయడం చేతకాకపోతే రాష్ట్రంలోని 60 లక్షల మంది రైతులకు మీరు క్షమాపణలు చెప్పి ముక్కు నేలకు రాయండి. అన్నదాతలు అడుగడుగడునా పడిగాపులు పడుతుంటే వాటిని వదిలేసి, పర్యాటక వారోత్సవాలు నిర్వహించాలన్న మీ సర్కారుకు ప్రాధాన్యతలే కాదు, చివరికి సోయి కూడా లేదని తేలిపోయింది. కేసీఆర్ గారి హయాంలో మూడు నెల ముందు నుంచే పంటల కొనుగోలు ప్రణాళికలను పకడ్బందీగా అమలుచేసే వారు. గన్నీ బ్యాగుల నుంచి మొదలుకుని రైతుల ఖాతాల్లో పంట డబ్బులు సకాలంలో జమ అయ్యేదాకా నిరంతర సమీక్షలతో పర్యవేక్షించేవారు. కరోనా కష్టకాలంలోనూ రైతు కల్లాల వద్దకే వెళ్లి చివరి గింజ వరకూ కొని రైతుల్లో అచెంచలమైన ఆత్మవిశ్వాసాన్ని నింపారు. అలా పండుగలా సాగిన వ్యవసాయంపై మీరు పగబట్టి రైతులకు చేసిన ద్రోహం అందరికీ అర్థమైపోయింది. రైతులు తమ పంటకు నిప్పు పెట్టుకుంటున్నా మొద్దునిద్ర వీడని ముఖ్యమంత్రిని చూసి యావత్ రైతాంగం శాపనార్థాలు పెడుతోంది. కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల నుంచి తమ పంటను కాపాడుకునేందుకు చివరికి టార్పాలిన్లు కూడా సమకూర్చలేని మీ కాంగ్రెస్ సర్కారు ఉండి రైతులకు ఏం ప్రయోజనం. అనేక చోట్ల చెడగొట్టు వానలు పడి కళ్లముందే పంట కొట్టుకుపోతున్నా కాపాడుకోలేని నిస్సాహాయ స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో సంబురంగా సాగిన సాగును కష్టాల కడలిలో ముంచెత్తిన మీ పాపానికి ఇప్పటికే వెయ్యి మందికి పైగా రైతులు ఆత్మహత్యల పాలయ్యారు. రైతుల ఆర్థనాదాలు ఏమాత్రం వినిపించుకునే తీరిక లేని మీ పాలనకు రోజులు దగ్గరపడ్డాయి. మొత్తంగానే వ్యవసాయాన్ని పాతాళంలోకి నెట్టిన మీ దద్దమ్మ పాలనపై ఇప్పటికే రైతుల్లో తిరుగుబాటు మొదలైంది. 60 రోజులు గడిచినా కొనుగోలు కేంద్రాల్లో కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు మరణశాసనం రాసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రమంతా రైతుల నిరసనలు హోరెత్తుతున్న ఈ తరుణంలో 23న నిర్వహించే కేబినెట్ సమావేశంలోనైనా లెంపలేసుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టండి. వేలాది కొనుగోలు కేంద్రాల్లో గుట్టలుగా పేరుకుపోయిన ప్రతి పంటను కొని వెంటనే రైతుల కష్టానికి ప్రతిఫలాన్ని అందించండి. అలాగే మీరు చేసిన పాపాలకు ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద కన్నుమూసిన రైతుల కుటుంబాలకు 25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించండి. లేకపోతే మీరు చరిత్రలో ఎప్పటికీ రైతు ద్రోహిగానే మిగిలిపోతారు.

# రాష్ట్రానికి 5,681 కోట్లు

- వరంగల్‌కు రూ.4,674 కోట్లు, కరీంనగర్‌కు రూ.840 కోట్లు
- ఖమ్మం-కరీంనగర్ కారిడార్ డిజిటల్ గవర్నెన్స్‌కు 166 కోట్లు
- పట్టుపట్టి సాధించుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్, మే 21 : యూసీఎఫ్ నిధుల కింద రాష్ట్రానికి రూ.5, 681 కోట్లు ఇవ్వడానికి కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం పంపిన మూడు ప్రతిపాదనలకూ అపెక్స్ కమిటీ ఆమోదం తెలిపింది. దీంతో వరంగల్‌కు రూ.4,674 కోట్లు, కరీంనగర్‌కు రూ.840 కోట్లు, ఖమ్మం-కరీంనగర్ కారిడార్ డిజిటల్ గవర్నెన్స్‌కు రూ.166 కోట్లు రానున్నాయి. ఈ యూసీఎఫ్ నిధుల్లో కేంద్ర, రాష్ట్రాల వాటా 50 శాతం ఉండగా, మిగిలిన 50 శాతం హడ్కో రుణం ద్వారా సేకరించుకోవాలని తెలిపింది. తొలుత యూసీఎఫ్ జాబి తాలోనే లేని కరీంనగర్‌ను ఎట్టిపరిస్థితుల్లో చేర్చాలని కేంద్రమంత్రి బండి సంజయ్ పట్టుపట్టి సాధించుకున్నారు. ఇక రూ.840 కోట్లతో కరీంనగర్‌లో అభివృద్ధి పరుగులు పెట్టనుంది. మోడల్ రోడ్లు, స్కైవాక్‌లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు.. జంక్షన్లను అత్యాధునికంగా నిర్మించనుండడంతో కరీంనగర్ రూపురేఖలే మారనున్నాయి. తెలంగాణ, ఏపీ సహా దేశవ్యాప్తంగా 6 రాష్ట్రాలు యూసీఎఫ్ కింద 17 ప్రాజెక్టుల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపాయి. ఈప్రాజెక్టుల విలువ మొత్తం రూ.14,867.88 కోట్లు. వీటికి కేంద్రం ఆమోదం తెలిపింది. తెలంగాణ విషయానికొస్తే మూడు ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభు త్వం పంపగా వాటికి ఆమోదం తెలిపింది. వీటిలో ఒకటి ఖమ్మం-- వరంగల్-- కరీంనగర్ కారిడార్, రెండోది వరంగల్ మురుగునీ టి ఆధునికీకరణ, మూడోది కరీంనగర్ మో డల్ రోడ్లు, స్కై వాక్, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, నాన్ మోటరైజ్డ్ ట్రాన్స్ పోర్ట్ (మోటార్, ఇంధనం ఉపయోగించే రవాణా వాహనాలు) వంటి వి ఉన్నాయి. ఈ మూడు ప్రాజెక్టుల విలువ మొత్తం రూ.5681.04 కోట్లు. ఇందులో కేం ద్రం 25 శాతం నిధులను ఇవ్వనుంది. అం దులో భాగంగా రూ.1,420.26 కోట్లను వి డుదల చేసింది. వీటిలో రాష్ట్ర ప్రభుత్వం సైతం తన వాటాగా 25 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా, మిగిలిన మొత్తాన్ని హడ్కో రుణం రూపంలో కేంద్రం నిధులను సమకూర్చనుంది. ఈ మేరకు కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ కార్యదర్శి హీరాలాల్ మిశ్రా నుంచి తాజాగా రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ అందింది. తొలుత రాష్ట్ర ప్రభుత్వం పం పిన యూసీఎఫ్ ప్రతిపాదనల జాబితాలో కరీంనగర్ లేదు. వరంగల్ కార్పొరేషన్ ప్రతిపాదనలను మాత్రమే యూసీఎఫ్ స్కీంలో చేర్చారు. ఖమ్మం, వరంగల్, కరీంనగర్ కారిడార్ ను కూడా ఈ స్కీంలో చేర్చారు. అం దులో భాగంగా ఆయా ప్రతిపాదనలకు సం బంధించి డీపీఆర్ (సమగ్ర ప్రాజెక్టు నివేదిక)ను కూడా కేంద్రానికి పంపారు. ఈ విష యం తెలుసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను సైతం యూసీఎఫ్ జాబితాలో చేర్చాల్సిందేనని పట్టుపట్టారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కరీంనగర్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్న వెంటనే కరీంనగర్ అభివృద్ధి, ఆధునికీకరణలో భాగంగా చేపట్టాల్సిన అభివృద్ధి కా ర్యక్రమాలకు సంబంధించి ఆగమేఘాల మీద ప్రతిపాదనలు రూపొందించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రానికి పంపారు. ఇదే అంశంపై ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ను కలిసి ఈ ప్రతిపాదనలను ఆమోదించాలని కోరారు.

# పుల్వామా దాడి మాస్టర్‌మైండ్ బుర్హాన్ హతం

ఇస్లామాబాద్, మే 21: పుల్వామా దాడి మాస్టర్‌మైండ్ అర్జుమంద్ గుల్జార్‌దార్ అలియాస్ హంజా బుర్హాన్ హతమయ్యాడు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోఓ)లో బుర్హాన్‌ను గుర్తుతెలియని వ్యక్తులు మట్టుపెట్టారు. బుర్హాన్‌కు 2019 నాటి పుల్వామా ముష్కరుల దాడి వెనుక బుర్హాన్ హస్తం ఉందని భారతీయ నిఘా వర్గాలు నిర్ధారణకు వచ్చా యి. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి త్వ శాఖ కూడా 2022లో బుర్హాన్‌ను ఉగ్రవాదిగా ప్రకటించింది. జమ్మూకశ్మీర్‌లోని పు ల్వామాలోని రత్నిపోరా ప్రాంతానికి చెందిన బుర్హాన్ ఉన్నత చదువుల పేరుతో 2017లో పాకిస్థాన్ చేరుకున్నాడు. ఉగ్రవాద మూకలతో సత్సంబంధాలు పెంచుకున్నాడు. ఈక్ర మంలో అల్-బదర్ అనే నిషేధిత ఉగ్రవాద సంస్థలో చేరాడు. ఒక సాధారణ వ్యక్తిగా అల్‌బదర్ సంస్థలో చేరిన బుర్హాన్ అనతికాలంలోనే కమాండర్ స్థాయికి ఎదిగాడు. ఆ తర్వాత కశ్మీర్‌కు తిరిగి వచ్చి యువతను ఉగ్రవాదం వైపు మళ్లించేలా వ్యూహాలు అమలు చేశాడు. అలా దక్షిణ కశ్మీర్‌లోని పుల్వామా, షోపియాన్ ప్రాంతాల్లో తన నెట్‌వర్క్‌ను విస్తరించాడు. వందలాది మంది యు వకులు అతని అనుచరులుగా మారారు. 2019 ఫిబ్రవరి 14న పుల్వామాలో 'జైష్ ఏ - మహమ్మద్'కు చెందిన ఉగ్రవాది పేలుడు పదార్థాలతో కూడిన కారును సీఆర్పీఎఫ్ కాన్వాయ్‌కి ఢీకొట్టాడు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులకు బుర్హాన్ పేలుడు పదార్థాలు, గ్రెనేడ్లు సరఫరా చేసినట్లు భారత నిఘా వర్గాలు విచారణలో గుర్తించాయి. 2020 నవంబర్ 18న కశ్మీర్‌లో జరిగిన మరో గ్రెనేడ్ దాడితోనూ బుర్హాన్ ప్రమేయం బయటపడింది. అప్పటి నుంచి భారత భద్రతా దళాలు, నిఘావర్గాలు బుర్హాన్ కోసం గాలింపు చర్యలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో బుర్హాన్ పీవోకేకు పరారయ్యాడు. గడిచిన తొమ్మిదేళ్లలో జమ్మూకశ్మీర్‌లో జరిగిన అనేక ఉగ్ర వాద దాడులతో బుర్హాన్‌కు ప్రమేయం ఉన్న ట్లు భారత నిఘావర్గాలు నిర్ధారణకు వచ్చి, గాలింపు చర్యలు ముమ్మరం చేస్తున్న సమయంలోనే గుర్తుతెలియన ముఠా అతడిని హతమార్చింది.

# కొత్త సంస్కరణలను తెద్దాం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రిమండలి సమావేశం మొదలై గంటల తరబడి కొనసాగింది. భవిష్యత్ సంస్కరణల మీదనే మంత్రులంతా దృష్టిసారించాలని, అప్పుడే అన్ని రంగాల్లో అభివృద్ధి ఫలాలను ప్రజలు అందుకోగలరని మంత్రులకు మోదీ కర్తవ్యబోధ చేశారు. 2047 ఏడాదికల్లా భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు అవలంభించాల్సిన విధానాలు, అమలుచేయాల్సిన సంస్కరణల చిట్టాను మోదీ మంత్రుల ముందు పెట్టారని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

**ఉమ్మడిగా ముందుకు కదలండి**

"కొత్త సంస్కరణలు తెద్దాం. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడంతోపాటు సులభతర జీవనాన్ని ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా మంత్రులంతా ఉమ్మడిగా పనిచేయండి. ప్రజల జీవితాలకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడడమే మన ప్రథమ కర్తవ్యం. కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి ప్రజలు గరిష్టస్థాయిలో ప్రయోజనం పొందేలా చర్యలు చేపట్టండి. గతంలో చేసిన పనుల గురించి వెనక్కి తిరిగి చూసుకునే సమయం లేదు. చేయాల్సిన కార్యాల మీద దృష్టిపెట్టండి. ఈ ఏడాదే అధికారంలోకి వచ్చామనే నూతనోత్సాహంతో పనిచేయండి. ఈ ఏడాది పూర్తిగా భవిష్యత్ లక్ష్యాలు, సాధించాల్సిన విజయాలపైనే దృష్టిసారించండి. సుపరిపాలనే శ్వాసగా పనిచేయండి. ప్రభుత్వ పనుల్లో పెండింగ్ అనే మాటే వినపడొద్దు"అని మంత్రులకు మోదీ సూచించారు. ఈ భేటీలో కేబినెట్ మంత్రులతోపాటు సహాయక మంత్రులు, స్వతంత్రహోదా ఉన్న సహాయక మంత్రులు సైతం పాల్గొన్నారు. ఈ ఏడాది అందరు మంత్రులతో జరిగిన తొలి భేటీ ఇదేనని తెలుస్తోంది. ఆయా మంత్రిత్వ శాఖలు, విభాగాలు చేపడుతున్న చర్యలు, పథకాల అమలుతీరును, మెరుగు పర్చుకోవాల్సిన అంశాలపై ఆయా శాఖల కార్యదర్శులు ప్రధానికి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మొత్తంగా 9 మంది కార్యదర్శులు ఇందులో భాగస్వాములయ్యారు. అన్ని శాఖల సమగ్ర పనితీరుపై కేబినెట్ కార్యదర్శి టీవీ సోమనాథన్ మరో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నీతీ ఆయోగ్ సభ్యుడు రాజీవ్ గౌబా సైతం ఇందులో పాల్గొన్నారు.

# కనీస వేతనాల పెంపు

(మొదటి పేజీ తరువాయి)

కార్పొరేషన్లు, జోన్--2 కింద మున్సిపాలిటీలు, జోన్-3 కింద గ్రామీణ ప్రాంతాలను చేర్చినట్లు సీఎం వెల్లడించారు. కార్మికుల కనీస వేతనాలపై మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించామని, కార్మికులను నాలుగు విభాగాలుగా చేసి కనీస వేతనాలు నిర్ణయించామన్నారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో కార్మికుల కనీస వేతనాలను నిర్ణయించడంలో ఘోరమైన నిర్లక్ష్యం వహించారని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఫలితంగా రాష్ట్రంలో దాదాపు 1.11 కోట్ల మంది కార్మికులు పదేళ్ల పాటు తీవ్రంగా నష్టపోయారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందుకే అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే, గల్ఫ్ దేశాలకు వలస వెళ్లే కార్మికుల రక్షణ, సంక్షేమం కోసం త్వరలోనే ఒక అద్భుతమైన 'గల్ఫ్ పాలసీ'ని తీసుకురాబోతున్నామని, ప్రస్తుతం గల్ఫ్ వెళ్లేవారి బాధ్యతను ప్రభుత్వమే చూసుకుంటోందని భరోసా ఇచ్చారు. కేవలం డిగ్రీలు పూర్తి చేసి, ఉద్యోగం లేదా ఉపాధి రాని చదువులతో ఎలాంటి ప్రయోజనం లేదని రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ (ఏఐ) సాంకేతికతను దృష్టిలో పెట్టుకుని నైపుణ్య ఆధారిత చదువులపై దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్ర యువత తమ స్కిల్స్ పెంచుకుంటేనే మార్కెట్లో ఉద్యోగ భద్రత ఉంటుంద న్నారు. ఏఐ ఎంత వేగంగా విస్తరించినప్పటికీ.. శారీరక శ్రమతో కూడిన 'బ్లూ కాలర్' ఉద్యోగాలకు ఎలాంటి ముప్పు ఉండదని ఆయన స్పష్టం చేశా రు. ప్రపంచ మార్కెట్లో చైనా, జపాన్, సౌత్ కొరి యా దేశాల ఉత్పత్తులకు భారతదేశం, ముఖ్యంగా తెలంగాణ ప్రత్యామ్నాయంగా ఎదగాలన్నదే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

**కేటీఆర్‌కు బండికి మధ్య ఏదో పంచాయతీ..**

ఏ కేసులోనైనా ప్రభుత్వం చట్ట ప్రకారమే నడుచుకుంటుందని సీఎం స్పష్టం చేశారు. డ్రగ్స్ తీసు కున్న వారిని బాధితులుగా చూడాలని చట్టం చెబుతోందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే జైలు కు పంపిస్తున్నామని, అదే డ్రగ్స్, గంజా యి తీసుకుంటూ దొరికితే బాధితుడిగా చెబుతూ స్టేషన్ బెయిల్ ఇవ్వాలని చట్టంలో ఉందన్నారు. ఇప్పుడు ఏం చేయాలో మీరే చెప్పాలన్నారు. ఈ చట్టాల్లో ఉన్న లొసుగులను కేటీఆర్ ఆయన బావమరిది ఉపయోగించుకుంటున్నారని ఈ చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. బండి భగీరథ్ కేసు చాల సున్నిత మైన కేసు అని ఇందులో కేసు నమోదు చేసిన సెక్షన్లు, అరెస్టు, రిమాండ్, కోర్టులో మా వాదనలో ఎక్కడైనా లోపముందా ..? అని సీఎం ప్రశ్నించారు.




## కల్వచర్లలో లో వోల్టేజ్ త్రీఫేస్ విద్యుత్ సమస్యలపై అధికారుల తక్షణ స్పందన

**రామగిరి, మే 21 (ప్రజాతీర్పు)**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని ఆర్ అండ్ బి ప్రధాన రోడ్డులో ఓవర్‌లోడ్ సమస్యతో పాటు త్రీఫేస్ విద్యుత్ సరఫరా మరియు లో వోల్టేజ్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని స్థానిక ప్రజల తరఫున గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను ఉమ్మడి కమాన్ పూర్ మండలం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై సమాచారం అందుకున్న వెంటనే అధికారులు స్పందించి గ్రామంలో పర్యటించారు. విద్యుత్ శాఖ డీఈ ప్రభాకర్, ఏడీ వెంకట్ నారాయణ, లైన్మెన్ శ్రీనివాస్ గ్రామాన్ని స్వయంగా సందర్శించి విద్యుత్ సరఫరా పరిస్థితులను పరిశీలించారు. గ్రామంలో ఉన్న లో వోల్టేజ్, త్రీఫేస్ కరెంటు సమస్యలపై స్థానికుల నుంచి వివరాలు తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టారు. గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై అధికారులు వేగంగా స్పందించి పరిశీలన నిర్వహించడంతో పాటు పరిష్కార చర్యలు ప్రారంభించడంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఒర్రె సదయ్యలు విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.




## ఉపాధి హామీ కూలీలను పరామర్శించిన వ్యాల్ల హరీష్‌రెడ్డి

### ఎండ తీవ్రత దృష్ట్యా టవల్స్, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

**గోదావరిఖని, మే-21,(ప్రజా తీర్పు):**

అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామ శివారులోని రామస్వామి కుంట చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్‌రెడ్డి గురువారం పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న కూలీలను ఆత్మీయంగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేసవి తీవ్ర ఉష్ణోగ్రతల మధ్య కూలీలు శ్రమిస్తున్న తీరును పరిశీలించిన హరీష్‌రెడ్డి, జీవనోపాధి, వేతనాలు, పనుల పరిస్థితులపై మహిళా కూలీలతో మాట్లాడారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఉపాధి హామీ పనులను మధ్యాహ్నానికి ముందుగానే పూర్తి చేసుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కూలీలకు ఉపశమనం కలిగించేలా 250 మందికి టవల్స్ పంపిణీ చేశారు. అదేవిధంగా ఎండ వేడిలో దాహార్తి తీర్చేందుకు 500 మజ్జిగ ప్యాకెట్లను స్వయంగా అందజేశారు. కార్యక్రమంలో భాగంగా కొద్దిసేపు కూలీలతో కలిసి ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆముల పెద్ద శ్రీనివాస్, ఉపసర్పంచ్ కరివేద స్రవంతి--శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొలిపాక శరణ్య--మధుకర్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పుట్ట శ్రీనివాస్ యాదవ్, మెరుగు రమేష్ గౌడ్, బండి మహేష్ గౌడ్, కోల మధుకర్, గోలి ప్రకాష్, తరుణ్, జాహెద్ పాషా, అల్లి గణేష్, కదర్ల శ్రీధర్ పాల్గొన్నారు.

## జూన్ 14న సివిల్స్ ప్రవేశ పరీక్ష

### మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణకు అవకాశం

- మే 31లోపు దరఖాస్తు చేసుకోవాలి
- జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి

**(దుర్గం నగేష్ , ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే-21:**



యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్--2027 శిక్షణ కోసం జూన్ 14న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పి. నరేష్‌కుమార్ నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 100 మంది మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. రిజర్వేషన్ నిబంధనల ప్రకారం మహిళలకు 33.33 శాతం సీట్లు, వికలాంగులకు 5 శాతం సీట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్‌లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశాలు పూర్తిగా ప్రతిభ ఆధారంగానే ఉంటాయని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.5 లక్షలకు మించకూడదని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన సాధారణ లేదా వృత్తి విద్య డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీ అభ్యర్థులు మే 31లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తులను ఎవ్.ఎస్త్రస్త.స్రశీజ.అఅ?? ద్వారా స్వీకరిస్తున్నట్లు తెలిపారు. స్క్రీనింగ్ పరీక్ష జూన్ 14న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జిల్లా కేంద్రంలోని రంగంపల్లి మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇతర వివరాలకు ఎవ్.ఎస్త్రస్త.స్రశీజ.అఅ?? ను సందర్శించవచ్చని, పని దినాల్లో 040-23236112 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పి. నరేష్‌కుమార్ నాయుడు తెలిపారు.

## గోవు బలి ఈద్‌లో భాగం కాదు!.. కలకత్తా హైకోర్టు స్పష్టీకరణ

వచ్చే వారం జరిగే ఈద్ అల్-అధాను పురస్కరించుకొని పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఎద్దులు, ఆవులు, దూడలు, గేదెల వధపై పరిమితులు విధిస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవడానికి కలకత్తా హైకోర్టు గురువారం తిరస్కరించింది. గోవు బలి అనేది ఇస్లాంలో ఒక ఆవశ్యకత మత ఆచారం కాదని స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. నిజానికి మే13న ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ 2018లో కోర్టు స్వయంగా ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడమేనని చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్, జస్టిస్ పార్థ సారథి సేన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది.

# రైతులను దోచుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- బీజేపీ ఆగ్రహం
- బి-కేటగిరి, తాలు--తరుగు పేరుతో భారీ దోపిడి జరుగుతోందని ఆరోపణ
- కొనుగోళ్లు వేగవంతం చేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే-21:**



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతాంగం నష్టపోతుందని భారతీయ జనతా పార్టీ నాయకులు ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి, 'తాలు', 'తరుగు', 'బి-కేటగిరి' పేరుతో సాగుతున్న దోపిడీని అరికట్టాలని కోరుతూ బీజేపీ మండల, పట్టణ అధ్యక్షులు వేల్పుల రమేష్, పెంజర్ల రాకేష్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలోని కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులు నెల రోజులుగా పడిగాపులు కాస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, ప్రణాళికా లోపంతో కొనుగోళ్లు సకాలంలో పూర్తి కాక రైతులు ఆందోళనలకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లా వ్యాప్తంగా నాణ్యమైన ధాన్యాన్ని కూడా కావాలనే 'బి-కేటగిరి' కింద నమోదు చేస్తున్నారని ఆరోపించారు. దీని వల్ల క్వింటాల్‌కు రూ.20 వరకు తక్కువ ధర చెల్లిస్తూ రైతులకు రావాల్సిన సొమ్మును మిల్లర్లు దోచుకుంటున్నారని విమర్శించారు. అధికారులు వెంటనే స్పందించి రైతులకు పూర్తి మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో వేసిన కాటా చిట్టి ప్రకారమే రైతులకు చెల్లింపులు జరగాలని, మిల్లర్లు 'తాలు', 'తరుగు' పేరుతో అదనపు కిలోలు తగ్గించుకోవడం ఆపాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వర్షం సూచనలు ఉన్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు లేక రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ధాన్యం తడిసి రంగు మారకుండా వెంటనే టార్పాలిన్లు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అదేవిధంగా అదనపు లారీలను ఏర్పాటు చేసి రెండు మూడు రోజుల్లో ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బీజేపీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పొలసాని సంపత్‌రావు, ఎర్రోళ్ల శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి మామిడి ఉమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్, పూదరి హరీష్, గాదసి సతీష్, మధు, కుక్క అంజి, శివసాయి, శ్రీను, కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## రచ్చగుట్ట మట్టి తవ్వకాలపై బీఆర్ఎస్ ఆగ్రహం

- కోర్టు స్టే ఉన్నా అక్రమ తరలింపులు
- జరుగుతున్నాయంటూ ఆరోపణలు
- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్‌పై వ్యాల్ల హరీష్‌రెడ్డి విమర్శలు

**గోదావరిఖని, మే-21,(ప్రజాతీర్పు):**

అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామ శివారులోని రచ్చగుట్ట నుంచి మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని, దీనికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్ సహకరిస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్‌రెడ్డి ఆరోపించారు. గురువారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి రచ్చగుట్ట ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన మీడియాతో మాట్లాడారు. రచ్చగుట్టపై ఎలాంటి తవ్వకాలు చేపట్టవద్దని కోర్టు స్టే ఉన్నప్పటికీ అధికార అండదండలతో ఇష్టారాజ్యంగా మట్టి తరలింపులు కొనసాగుతున్నాయని విమర్శించారు. గతంలో లింగాపూర్ సమీపంలోని గుట్ట నుంచి కూడా ఇదే విధంగా మట్టిని అక్రమంగా తరలించారని గుర్తు చేశారు. ప్రస్తుతం లారీల ద్వారా పెద్దఎత్తున మట్టిని తరలిస్తూ రోడ్డు విస్తరణ పనులకు వినియోగిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే సుమారు రూ.20 కోట్ల విలువైన మట్టిని అక్రమంగా తరలించారని ఆరోపించారు. మైనింగ్ శాఖ, గ్రామపంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే తవ్వకాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సహజ వనరులను విచక్షణారహితంగా దోచుకోవడం వల్ల భవిష్యత్తులో పర్యావరణానికి తీవ్ర ముప్పు ఏర్పడుతుందని హరీష్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన ప్రజాప్రతినిధులే అక్రమాలకు పాల్పడటం దురదృష్టకరమని విమర్శించారు. ఈ అంశంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అక్రమ తవ్వకాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో న్యాయపరంగా కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల దృష్టికి విషయాన్ని తీసుకువెళ్తామని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలు అక్రమాలకు పాల్పడుతున్న వారిని తగిన విధంగా గుణపాఠం చెబుతారని హరీష్‌రెడ్డి అన్నారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా పాలన అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆముల పెద్ద శ్రీనివాస్, ఉపసర్పంచ్ కరివేద స్రవంతి- శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొలిపాక శరణ్య--మధుకర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్ట శ్రీనివాస్ యాదవ్, మెరుగు రమేష్ గౌడ్, బండి మహేష్ గౌడ్, కోల మధుకర్ పటేల్, గోలి ప్రకాష్, గుడి రమేష్‌రెడ్డి, తరుణ్, జాహెద్ పాషా, అల్లి గణేష్, కదర్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్పీజీ కోసం రాత్రంతా పడిగాపులు

దేశంలో ఎల్పీజీ సంక్షోభం లేదని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయి పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో ఎల్పీజీ సిలిండర్ల కొరత స్థానికులను తీవ్రంగా వేధిస్తున్నది. దీంతో వాళ్లు రాత్రి వేళల్లో కూడా గ్యాస్ ఏజెన్సీల వద్ద క్యూల పక్కనే ఖాళీ సిలిండర్లను ఉంచి నిద్రపోతున్నారు. కొందరు తాము రోజుల తరబడి క్యూలో ఉన్నా ఇప్పటికీ గ్యాస్ సిలిండర్ లభించడం లేదని వాపోయారు.




## కిశోర బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

- పెద్దపల్లి, సుల్తానాబాద్‌లలో ఉచిత ఆరోగ్య శిబిరాల తనిఖీ
- పరీక్షల అనంతరం అవసరమైన చికిత్సలు, మందులు ఉచితం
- డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రమోద్‌కుమార్

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే-21:**

కిశోర బాలికల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య స్క్రీనింగ్ శిబిరాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్‌కుమార్ గురువారం తనిఖీ చేశారు. పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎస్‌హెచ్‌జీ గ్రూపుల సభ్యుల పిల్లలైన కౌమార దశ బాలికలకు ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరంలో వైద్య సేవలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా సుల్తానాబాద్‌లోని వాసవి భవన్‌లో నిర్వహించిన కిశోర బాలికల ఆరోగ్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన వైద్య పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ కౌమార దశలో బాలికల్లో వచ్చే శారీరక మార్పులు, ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించేందుకు ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. శిబిరాల్లో హిమోగ్లోబిన్, ఆర్‌బీఎస్, బీఎంఐ వంటి పలు వైద్య పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షల అనంతరం వచ్చే నివేదికల ఆధారంగా అవసరమైన తదుపరి వైద్య చికిత్సలు, మందులను కూడా ఉచితంగా అందజేస్తామని స్పష్టం చేశారు. ఇదే సందర్భంగా బాలికలకు ఋతుక్రమ పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత, పోషకాహారం ప్రాముఖ్యతపై వైద్యులు అవగాహన కల్పించారు. సరైన ఆహారపు అలవాట్ల ద్వారా రక్తహీనత వంటి సమస్యలను నివారించవచ్చని వివరించారు. పెద్దపల్లి కార్యక్రమంలో డాక్టర్ స్ఫూర్తి, డాక్టర్ సౌమ్యతో పాటు వైద్య, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. సుల్తానాబాద్ వాసవి భవన్‌లో నిర్వహించిన శిబిరంలో డాక్టర్ ఉదయ్, స్థానిక వైద్య బృందం, మెప్మా సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గృహ నిర్మాణం శాఖ ఎండిని కలిసిన మాజీ శాసనసభ్యులు గడ్డి గారి విట్టల్ రెడ్డి

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 21**



ఈరోజు ప్రిన్సిపాల్ సెక్రటరీ మరియు,గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతమ్ గారిని, గౌరవ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సెక్రటరియేట్ లో కలిసిన ముధోల్ మాజీ శాసనసభ్యులు గడ్డిగారి విఠల్ రెడ్డి,ముధోల్ నియోజ కవర్గంలో కొందరికీ అసలే ఇండ్లు లేకున్నా పూరి గుడిసెలో ఉన్న రేకుల ఇండ్ల లో ఉన్న,కిరాయి ఇంట్లో ఉన్న ఎల్1 లిస్టు లో వచ్చే బదులు ఎల్ 3లో వచ్చింది.ఎల్ 3లో రావటం వలన ఇందిరమ్మా ఇండ్లు మంజూరు కావటంలో ఇబ్బంది అవుతుంది.అని మరోసారి సర్వే చేసి అటువంటి వారిని అర్హులుగా, ఎల్ 1లిస్టు లోకి తేవాలని కోరడం జరిగింది.మరియు కొన్ని సాంకేతిక సమస్యలు వస్తునందు వల్ల ఫోటో కాప్చర్ ఇబ్బంది అవుతుంది.వాటిని సారి చేయాలనీ ప్రత్యేకంగా భైంసా మండలం లోని తిమ్మాపూర్ గ్రామం లో 30 ఇందిరామ్మా ఇండ్లకు ఫోటో కాప్చర్ కావటం లేదు లబ్ధి దారులకు,బిల్లు రావటంలో ఆలస్యం జరుగుతుంది, ఇంకా నియోజకవర్గం లోని ఇతర గ్రామాల్లో కూడా ఇటువంటి కొన్ని సమస్యలు ఉన్నవి వాటిని సరి చేయాలనీ కోరటం జరిగింది. ఈ విషయం పై ఎండి గారు పిడిహోసింగ్ నిర్మల్ గారికి మాట్లాడటం జరిగిందని పేర్కొన్నారు.

# రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 21**

మాజీ ప్రధాని భారతరత్న శ్రీ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ దేశ ఆధునీకరణకు, యువతకు సాంకేతిక విప్లవాన్ని అందించడంలో రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి, సమాచార సాంకేతిక రంగాలకు బలమైన పునాది వేసిన నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ దేశ సమగ్రాభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని వారి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపల్లె గంగన్న మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జెల్ల అనిల్ యాదవ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు



దాసరి తిరుపతి సర్పంచ్ లు ఈర్నాల రాజేశ్వర్ బుర్ర భూమయ్య క్యాష గంగాధర్ మ్యాకస్వామి రామ్ రెడ్డి గంగా చారి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సరసాని తిరుపతిరెడ్డి పురంశెట్టి వెంకటేశం చిర్ర గంగాధర్ గొల్లపెల్లి గ్రామ ఉప సర్పంచ్ గురుజల బుచ్చిరెడ్డి కొండ వెంకటేష్ గౌడ్ అడ్వకేట్ చిర్ర దిలీప్ చెవులమద్ది గంగాధర్ జేరిపోతుల కొమురయ్య నక్క విజయ్ రేవెల్ల లింగయ్య పస్తం నారాయణ రెవెల్ల సాగర్ నేరెళ్ల మహేష్ శనిగారం మల్లేశం గడప రవి రమేష్ రెడ్డి చెవులమద్ది రమేష్ ఆత్తిని శివయ్య ఓర్సీ విజయ్ మద్దూరి నవీన్ గంగాధర నరేష్ కట్ట లక్ష్మణరావు చాద సత్తన్న ఎర్ర శ్రీనివాస్ లక్పత్ రెడ్డి మహేష్ ప్రశాంత్ నాలువలా నర్సయ్య,వేములవాడ మల్లేష్,నాలువాల హరికృష్ణ దుంబాల కృష్ణ కౌశిక్ రేగుంట బాపయ్యా తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం దిగుమతిలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 21**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కేటాయించిన రైస్ మిల్లులు, గోదాములకు తరలించిన దాన్యం దిగుమతి ప్రక్రియలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం అందుగులపేటలో గల వాసవి రైస్ మిల్ ను జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ కుమార్ లతో కలిసి సందర్శించి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యం దిగుమతిలో ఆలస్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని



తెలిపారు రైస్ మిల్లర్లకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం నస్పూర్ మండల కేంద్రంలో గల స్టేట్ వేర్ హౌస్ కార్పోరేషన్ గోదామును జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, జిల్లా మేనేజర్, నస్పూర్ మండల తహసిల్దార్ సంతోష్ లతో కలిసి సందర్శించారు. కొనుగోలు కేంద్రాల నుండి తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని, నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని తెలిపారు. నిల్వ చేసిన ధాన్యాన్ని తదుపరి ఆదేశాల ప్రకారం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బోడుప్పల్ లో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

- ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్.

**బోడుప్పల్, మే 21: (ప్రజాతీర్పు)**

మల్కాజ్గిరి కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ, దేశ అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. యువతకు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావడంలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆయన చేసిన కృషిని కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,సీనియర్ నాయకులు రాపోలు రాములు, కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, పాల్గొని రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించారు.



## ఎస్ఎన్డీపీ కి లైన్ క్లియర్

ఎంఎంసీ నుండి నిధులు మంజూరు

**బోడుప్పల్ సర్కిల్, మే 21 ( ప్రజాతీర్పు )**

గత కొన్ని సంవత్సారాలుగా పెండింగ్ లో ఉన్న ఎస్ఎన్డీపీ పనులకు ఎట్టకేలకు లైన్ క్లియర్ అయ్యింది. బోడుప్పల్ మాజీ మేయర్ చొరవతో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని స్టాండింగ్ కౌన్సిల్ తీర్మానం చేయించి నిధులను మంజూరు చేయాడంతో పనులు ప్రారంభం కానున్నాయి. బుధవారం నాడు మేడ్చల్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డిని బోడుప్పల్ మాజీ మేయర్ బృందం కలిసింది. ఈ సందర్భంగా మాజీ మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ,గత బీఆర్ఎస్ గవర్నమెంట్ లో 110 కోట్లరూపాయలతో పనులు ప్రారంభం అంటూ హడావుడి చేశారే కానీ పనులకు అతిగతి లేకుండా పోయింది. దీంతో పనులు ఎక్కడికక్కడ అగిపోయాయి. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అజయ్ యాదవ్ పట్టుపట్టి మరీ ఈ నిధులు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోడుప్పల్ సర్కిల్ ప్రజలకు వర్ష కాలంలో వరద బాధలు తీర్చేందుకు గాను ఎస్ఎన్డీపీ నిధులు మంజూరు చేయాడంలో సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు,ఎంఎంసీ కమిషనర్ ప్రత్యేక అధికారి వినయ కృష్ణ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి,బీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బస్తీ దవాఖానాలో ఆరోగ్య శిబిరాన్ని సందర్శించిన మౌనిక మహేందర్

**ఖానాపూర్ మే 21(ప్రజా తీర్పు ప్రతినిధి)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో ఉన్న బస్తీ దవాఖానాలో గురువారం నిర్వహించిన ప్రత్యేక ఆరోగ్య స్క్రీనింగ్ క్యాంప్ను ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంపులో జరుగుతున్న వైద్య పరీక్షలు, టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి వైద్య సిబ్బందితో మాట్లాడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 15 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ఈ ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాలికలు భవిష్యత్తులో ఆరోగ్యంగా, దృఢంగా ఎదగడానికి అవసరమైన వ్యాక్సిన్ టీకాలను అందిస్తున్నామని చెప్పారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలకు తప్పనిసరిగా ఈ టీకాలు వేయించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొప్పారపు సత్యవతి, తొడసం ఇందిరా, గొర్రె గంగాధర్, మేష సతీష్, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, బాత్తుల లక్ష్మీనారాయణ, వైద్యులు, మెప్మా సిబ్బంది, ఆశా వర్కర్లు, నాయకులు, బాలికలు, మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ధర్మపురి పట్టణంలోని లాడ్జిలను ఆకస్మిక తనిఖీ

**(కుమారస్వామి ప్రజా తీర్పుజగిత్యాల రూరల్) మే 21**



జగిత్యాల జిల్లా ధర్మపురి గురువారం రోజున ధర్మపురి సిఐ రామ నరసింహారెడ్డి ఎస్సై జి మహేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు లాడ్జిలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు నిర్వాహకులు కచ్చితంగా పాటించవలసిన ప్రభుత్వ నిబంధనలను గుర్తు చేస్తూ సరైన గుర్తింపు పత్రాలు లేనిదే గదులు అద్దెకు ఇవ్వకూడదని అలాగే ప్రతి లాడ్జిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని రిజిస్టర్ నమోదు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి ఎస్సై జి మహేష్ మరియు లేడీ కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు



## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం:

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల మండల్) మే21**

మాజీ ప్రధాన మంత్రి,భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 35 వ, వర్ధంతిని పురస్కరించుకుని ఈ రోజు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సీసిసి కార్నర్ వద్ద మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీ దర్ని మధుకర్ ,డిప్యూటీ మేయర్ శ్రీమతి సళ్ళ రమ్య మహేష్ తో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశం లో తీసుకువచ్చిన సంస్కరణలను, పేద,బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఆయన తీసుకువచ్చిన పథకాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు స్థానిక కార్పొరేటర్లు, నస్పూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నూకల రమేష్ ,అన్ని డివిజన్ ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మహిళా,యువజన ,మైనార్టీ,రిటైర్మెంట్ కాంగ్రెస్ నాయకులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## రైతు సమస్యలు పరిష్కరించాలి

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు ఇల్లందు ) మే 21**

ఇల్లందు,:రాష్ట్రంలోని ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఇల్లందు బీజేపీ పట్టణ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసీల్దార్కు మెమొరాండం అందజేశారు. కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు, గన్నీ బ్యాగులు, హమాలీలు, లారీలు అందుబాటులో లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నాయకులు పేర్కొన్నారు. 'తరుగు, తేమ' పేరుతో రైతులను దోచుకుంటున్న దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోళు వేగవంతం చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలని కోరారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి, మండల అధ్యక్షులు బట్టు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు బాలగాని గోపీక్రిష్ణ, రాష్ట్ర సీనియర్ నాయకులు మావునూరి మాధవ్, నాయకులు రాజకుమార్ పాసి, శివకుమార్ కండెల్వాల్, సుమలత, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే, ప్రజా తీర్పు భైంసా) మే 21**

ఈ రోజు భైంసా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా ముథోల్ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణ రావు పటేల్ మాజీ శాసన సభ్యులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వర్యులు ముథోల్,వారి ఆధ్వర్యం లో మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ గారి చిత్ర పటానికి నివాళులు అర్పించడము జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఉప అధ్యక్షులు రామచంద్ర రెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ శ్యామ్ రావు పటేల్, భైంసా పట్టణ అధ్యక్షులు షాహిద్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్ లు, తదితర కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉక్కపోతతో జనం సతమతం

- అశ్వారావుపేటలో 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- మండే ఎండలకు టోపీలు, చున్నీలే రక్ష

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, మే 21(ప్రజా తీర్పు )**



మాడు అదిరేలా.. జనం బెదిరేలా ఎండ రారెత్తిస్తోంది. అశ్వారావుపేట మండల వ్యాప్తంగా ఉక్కపోతతో ఉడికిస్తోంది. రోజురోజుకు గణనీయంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు గురువారం నాడు మరింతగా పెరిగాయి. దీంతో ఉదయం నుంచి రాత్రి వరకు జనం అల్లాడారు. రోజంతా ఫ్యాన్లు, ఏసీలు, కూలర్లు నడిచినా ఉపశమనం దక్కలేదు. వడగాలి ప్రభావం మధ్యాహ్నం వేళలో విపరీతమైంది. ?అశ్వారావుపేటలో బుధవారం 45 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదయింది. గరిష్ట ఉష్ణోగ్రతతో జనం ఇబ్బంది పడ్డారు. ?మరో రెండు రోజులు కూడా ఉష్ణోగ్రతలు ఎక్కువగానే ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో మండల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరముంది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయట తిరిగే వారు, పనులకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు.

# బిటి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారు..

**(వై యాదగిరి ప్రజా తీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే. 21**

మహేశ్వరం మండల కేంద్రంలోని మహేశ్వరం రోడ్డు నుండి సిరిగిరిపురం గ్రామం వరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిధులు జ== నుండి మంజూరైన 60 లక్షలతో నిర్మిస్తున్న బిటి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన గౌరవ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు శ్రీమతి పి.సబితా ఇంద్రా రెడ్డి గారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి గారు మీడియాతో మాట్లాడుతూ :- సిరిగిరిపురం గ్రామంలో చాలా రోజులుగా ఈ రోడ్డు కావాలని కోరిగ్గా ఉండిందని, కాంట్రాక్టర్ చాలా రోడ్లు కాంట్రాక్టు తీసుకోవడం వల్ల ఒక్కొక్క రోడ్డు వేస్తూ ఈ రోడ్ కి వచ్చే సరికి ఎన్నికల కోడ్ రావడంతో పనులు డిలే అయ్యిందన్నారు, గత రెండు సంవత్సరాలుగా ఎంతో ప్రయత్నం చేస్తూ అధికారులను సమన్వయం చేస్తూ వస్తే ఇప్పుడు సాధ్యమైందని, 2 సంవత్సరాలుగా ఏది అడిగిన చివరికి రోడ్ల రిపేర్లు అడిగిన రాష్ట్ర ప్రభుత్వం హ్యాం లో పెట్టమని అంటున్నారని, అలాగే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పనులు వివిధ కాంట్రాక్టర్లకు ఇవ్వకుండా ఒకే కాంట్రాక్టర్ కు ఇస్తే పనులు ఎప్పుడు పూర్తిచేస్తారని, ప్రతిదాంట్లో



రాజకీయ కోణంలో ఆలోచించకుండా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పని చేయాలన్నారు, శ్రీశైలం హైవే చంద్రన్ గుట్ట నుండి తుక్కుగుడా వరకు 84 కోట్లు మంజూరయ్యవని, తుక్కుగుడా నుండి ఇంకా ముందుకు ఇప్పుడున్న రోడ్ కు రెండింతల రోడ్ వైనడింగ్ చేయాలన్నారు, ఫ్యచర్ సిటీ రోడ్ అడ్డం పెట్టుకుని శ్రీశైలం రోడ్డును అటకెక్కించే ప్రయత్నం చేస్తున్నారు, ఫ్యచర్ సిటీ కి గ్రీన్ ఫీల్డ్ రోడ్డు ఎంత అవసరమో శ్రీశైలం హైవే మాకు అంత అవసరమన్నారు.. ఈ కార్యక్రమంలో సిరిగిరి పురం సర్పంచ్ ఐ కృష్ణవేణి శ్రీనివాస్, మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ డి వెంకటేశ్వర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోతర్ల అంబయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోల్ల చంద్రయ్య ముదిరాజ్, ఐ నర్సింహ గౌడ్, వెంకటేష్ యాదవ్, వెంకట్ రాజిరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, ఉప సర్పంచ్ తడకల నాగరాణి మహేష్,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండ నర్సింహ, వార్డు సభ్యులు ఆవ జంగమ్మ బీరప్ప, బండ స్వప్న నర్సింహా,కౌలోజి సత్యనారాయణ, గండికోట ఈదయ్య, గండికోట బాబు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# రైతులకు నగదు చెల్లింపులు సకాలంలో పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 21**



రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తున్న ధాన్యానికి సంబంధించి ఆయా రైతుల ఖాతాలలో నగదు చెల్లింపులు సకాలంలో పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయాన్ని కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి సందర్శించి రైతులకు చేస్తున్న నగదు చెల్లింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని, ఈ క్రమంలో ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలను నగదు చెల్లింపులు సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వివరాలు రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయడంతో పాటు ట్యాబ్ లలో నమోదు చేయాలని, ఆ దిశగా పౌరసరఫరాల శాఖ అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## బోడుప్పల్,శాంతి వనం పార్క్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసిన సింగిరెడ్డి పద్మారెడ్డి.

- తన తల్లిదండ్రులైన కీర్తిశేషులు సింగిరెడ్డి నరసింహారెడ్డి- లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలు.

**బోడుప్పల్, మే 21 :(ప్రజాతీర్పు)**

ఈ వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి తన తల్లిదండ్రులైన కీర్తిశేషులు సింగిరెడ్డి నరసింహారెడ్డి- లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం శాంతి వనం పార్క్ వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు. శాంతివనం వాకర్స్ అందరికీ మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మా రెడ్డి మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరాలు అన్నదాన కార్యక్రమం వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రతి సంవత్సరం వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు డివిజన్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా మట్టిని తరలిస్తున్న జెసిబి ట్రాక్టర్లను పట్టివేత

### గొల్లపెల్లి ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే21**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం చిల్వకోడూర్ గ్రామ శివారులో గల పెద్ద చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు నిర్వహిస్తూ జెసిబి 10 ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారని గొల్లపెల్లి మండల జి పి ఓ ఎన్ జగత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపెల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినది. ఈ సందర్భంగా గొల్లపెల్లి ఎస్సై ఎం కృష్ణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ, గొల్లపెల్లి మండల పరిధిలో ఎవరైనా అక్రమంగా మట్టి తరలించినా, తరలించడానికి ప్రయత్నించినా వారి పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.

## అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా

- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి
- జూన్ 25 నుంచి ఇంటింటి సర్వే
- కలెక్టర్ కోయ శ్రీహర్ష

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 21:**

జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రత్యేక సంక్షిప్త ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని చేపట్టి, 2026 అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితాను అధికారికంగా విడుదల చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఓటర్ల జాబితాను పారదర్శకంగా, పక్కాగా రూపొందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. 2026 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండే వారందరికీ ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి జూన్ 15 నుంచి 24 వరకు అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అవసరమైన ఫారాల ముద్రణ చేపడతామని వెల్లడించారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు జిల్లా వ్యాప్తంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటి సర్వే నిర్వహించి కొత్త ఓటర్ల నమోదు, వివరాల్లో సవరణలు, మరణించిన లేదా వలస వెళ్లిన ఓటర్ల తొలగింపు వంటి ప్రక్రియలు చేపడతారని వివరించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను కూడా జూలై 24లోగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. జూలై 31న సవరించిన ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు పేర్కొన్న కలెక్టర్, ఆ జాబితాపై క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణకు ఆగస్టు 30 వరకు గడువు ఉంటుందని తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను సెప్టెంబర్ 28లోగా పూర్తిగా పరిష్కరించి, అన్ని ప్రక్రియలు ముగిసిన అనంతరం అక్టోబర్ 1, 2026న తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తామని వెల్లడించారు. ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, తహశీల్దార్లు షెడ్యూల్‌ను కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బీఎల్‌వోలు, సూపర్వైజర్లకు కొత్త ఐటీ విధానాలపై శిక్షణ ఇవ్వాలని, అవసరమైన చోట కొత్త బీఎల్‌వోలను నియమించాలని సూచించారు. అర్హులైన పౌరులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పేర్లు ఓటర్ల జాబితాలో సరిచూసుకోవడంతో పాటు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు.



## భారతదేశాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వైపు నడిపించిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ

- తుంగతుర్తి రవి.
- ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి.

**మేడిపల్లి, మే 21 : ( ప్రజాతీర్పు )**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, మేడిపల్లి మరియు పీర్జాదిగూడ డివిజన్లలో కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తుంగతుర్తి రవి మాట్లాడుతూ ?భారతదేశాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వైపు నడిపించిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ నేడు మనం వాడుతున్న టెలికాం, సమాచార సాంకేతిక విప్లవానికి ( ఐటీ రివల్యూషన్ ) ఆయనే పునాది వేశారని. ?పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా అధికార వికేంద్రీకరణ జరిపి, గ్రామాలకు నేరుగా నిధులు అందేలా చేసిన ఘనత రాజీవ్ గాంధీ గారిదేనని కొనియాడారు. రాజీవ్ గాంధీ ఆశయాలను, ఆయన దేశానికి చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకుని యువత మరియు కాంగ్రెస్ కార్యకర్తలు దేశాభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పేద, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన బాటలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ నడుస్తుందని స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో జంగచారి, భాస్కర్,రంజిత్ కుమార్ రెడ్డి,కవిడె కుమార్,మోహన్ కుమార్, అడ్వకేట్ నాగరాజు,మహ్మద్ మజర్,బర్రె నాగరాజు,సోమయ్య, శరత్ గౌడ్, కపిల్,మహిళా అధ్యక్షురాలు ఎన్ ఎన్ కె దుర్గా, పరమేశ్వరి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## డంప్ యార్డ్ సమస్యపై రౌండ్ టేబుల్ సమావేశం

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరోచీఫ్ కరీంనగర్) మే 21**

కరీంనగర్ ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్నడంప్ యార్డ్ సమస్య పరిష్కరించాలని కరీంనగర్ నగరం నుండి డంప్ యార్డ్ ను దూరంగా తరలించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని డిమాండ్ చేస్తూ సిపిఐ కరీంనగర్ నగర సమితి ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం 10 గంటలకు గణేష్ నగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో అన్ని రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు తెలిపారు. డంప్ యార్డ్ నుండి వచ్చే పొగ వల్ల నగరంలోని 10 నుంచి 15 డివిజన్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ పెద్దలు, పిల్లలు అస్వస్థతకు గురవుతున్నారని పేర్కొన్నారు. డంప్ యార్డ్ పై శాశ్వత పరిష్కారం చూపి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని,ఈ సమస్యపై అన్ని రాజకీయ పార్టీలతో చర్చించి డంప్ యార్డ్ సమస్య నుండి ప్రజలకు విముక్తి అయ్యేలా పాలకవర్గంపై ఒత్తిడి తెచ్చేలా కార్యచరణ రూపొందిస్తామని సురేందర్ రెడ్డి,రాజు తెలిపారు



## రాజీవ్ గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన ఖానాపూర్ కాంగ్రెస్ నాయకులు

**ఖానాపూర్, మే 21: (ప్రజా తీర్పు ప్రతినిధి)**

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఖానాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి రాజీవ్ గాంధీ నాంది పలికారన్నారు. మారుమూల ప్రాంతాలకు సైతం సాంకేతికతను చేరవేసి దేశ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమం ఖానాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొర్రె గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు రాజుర సత్యం,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పట్టణ నాయకులు, మండల నాయకులు కడెం మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## గండిమైసమ్మ చౌరస్తాలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండాని ఆవిష్కరించిన కల్వకుంట్ల కవిత.

**కుత్బుల్లాపూర్, 21 ( ప్రజా తీర్పు)**

అనంతరం ఐ డి పి ల్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో పార్టీలో చేరికలు.. కవిత మాట్లాడుతూ... మే 20 నుండి జూన్ 20 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్న కవిత..జిహెచ్ఎంసిలో మొట్టమొదటి సరిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జెండా ఆవిష్కరణ చేసిన కవిత..రాబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో సీట్లు గెలిపించాలన్న కవిత మా కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే,మొదటి ఎమ్మెల్యే సీటు కుత్బుల్లపూర్ లోనే గెలిచేలా ఉన్నామని ఆశాభావం వ్యక్తం చేశారు కవిత. ‾తీం జెండా గద్దెకు కూతవేటు దూరంలో అమరవీరుల స్తూపం ఉందని,అది నిర్మించి దాదాపు 20 ఏళ్ళు గడుస్తున్నా, ప్రారంభానికి నోచుకోకుండా ఉందని,జూన్ 2 తారీకు లోపల ప్రారంభించకపోతే తమ కార్యకర్తలే అమరుల స్తూపానికి రంగులు వేసి,ప్రారంభిస్తామని హెచ్చరించరు.

## అవుట్ సోర్సింగ్ ఉద్యోగి అవినీతి ఆరోపణలపై కమిషనర్‌కు ఫిర్యాదు

**జమ్మికుంట మే 21 ప్రజాతీర్పు**



జమ్మికుంట నూతన మున్సిపల్ కమిషనర్ గా వచ్చిన మల్లికార్జున్ ని కాంగ్రెస్ పార్టీ,టీజేఎస్ నాయకులు యగ్గని శ్రీనివాస్,అరికిల్ల భానుచందర్ లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జమ్మికుంట మున్సిపాలిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగి బోల్ల సదానందంపై వస్తున్న అవినీతి ఆరోపణలపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం మున్సిపల్ కమిషనర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు అందించడం జరిగింది. గత కొద్దిరోజులుగా చెత్త సేకరణ వాహనాల డ్రైవర్లు సదానందంపై తీవ్ర అవినీతి ఆరోపణలు చేస్తున్నారని,గతంలో జరిగిన ఏసీబీ అధికారుల విచారణలో కూడా లక్షల రూపాయల అవినీతికి సంబంధించి ఇతని పేరే ప్రముఖంగా వినిపించిందని నాయకులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయినప్పటికీ గత మున్సిపల్ అధికారులు ఇతనిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా విధుల్లో కొనసాగించడంపై స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇటీవల ఓ మున్సిపల్ కౌన్సిలర్ పేరుతో,ఒక మున్సిపల్ డ్రైవర్‌తో మాట్లాడినట్లు చెబుతున్న ఆడియో రికార్డింగ్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోందని వారు గుర్తుచేశారు. ఒక కౌన్సిలర్ బహిరంగంగానే సదానందంపై ఆరోపణలు చేస్తున్నా అధికారులు స్పందించకపోవడం వల్ల మున్సిపల్ శాఖపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై మున్సిపల్ కమిషనర్ స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే, ఈ అవినీతి అంశాన్ని మున్సిపల్ రీజినల్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్, అలాగే మున్సిపల్ శాఖ రాష్ట్ర కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి యగ్గని శ్రీనివాస్, తెలంగాణ జన సమితి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అరికిల్ల భానుచందర్ స్పష్టం చేశారు.

# ఇల్లందు మండలంలో ఎమ్మెల్యే కోరంకనకయ్య పర్యటన

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు ఇల్లందు) మే 21**



ఇల్లందు :పర్యటనలో భాగంగా సుదిమళ్ళ, ఒడ్డుగూడెం,మామిడి గుండాల గ్రామాలలో సిసి,మెంటల్ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే చే శంకుస్థాపనరాఘబోయిన గూడెం గ్రామంలో 30లక్షల వ్యయంతో నిర్మాణం చెపట్టనున్న స్త్రీశక్తి భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజా1కోటి77లక్షల రూపాయల అభివృద్ధి పనులకుఎమ్మెల్యేశ్రీకారంఇల్లందు మండలం పర్యటనలో భాగంగా సుదిమళ్ళ గ్రామంలో 1కోటి రూపాయలవ్యయంతో నిర్మించ తలపెట్టిన గ్రామ శివారు నుండి పంట పొలాలకు వెళ్ళే గ్రావెల్ రోడ్ల నిర్మాణానికిశంకుస్థాపన చేసిమహిళ స్వయం సంఘాలకు ప్రజా ప్రభుత్వం 30లక్షల రూపాయల వ్యయంతో రాఘబోయిన గూడెం గ్రామ పంచాయితి కొత్తగుంపు గ్రామంలో నిర్మిస్తున్న త శక్తిభవనంనిర్మాణానికి శంకుస్థాపన, భూమి పుజా చేసి.ఒడ్డుగూడెం గ్రామ పంచాయితి 20లక్షల రూపాయలవ్యయంతో నిర్మాణం చెపట్టనున్న అంతర్గత సిసి రోడ్లకుశంకుస్థాపనచేసిమామిడి గుండాల గ్రామ పంచాయితి పరిధిలోని సువర్ణపురం గ్రామంలో 6లక్షల రూపాయల వ్యయంతో గ్రామ శివారు నుండి పంట పొలాలకు వెళ్ళు గ్రావెల్ రోడ్డునిర్మాణానికి శంకుస్థాపన చేసి, మెడికుంటగ్రామంలో 21లక్షల రూపాయలవ్యయంతో నిర్మాణం పూర్తి అయినఅంతర్గతసిసిరోడ్లన ప్రారంభోత్సవం చేసిన ఇల్లందు. ఎమ్మెల్యే కోరం కనకయ్యవారి వెంట ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు మండల రాంమహేష్, సొసైటి చైర్మెన్ మెట్ల క్రిష్ణ,ఇల్లందు పురపాలకం వైస్ చైర్మెన్ పెండేల రాజు,సొసైటి డైరెక్టర్ కునుసోత్ రాము,దిశ కమిటి సభ్యురాలు బానోత్ శారద,సర్పంచుల సంఘం అధ్యక్షురాలు పాయం స్వాతి, ఇల్లందు పురపాలకంకొఆప్షన్సభ్యులు మడుగు సాంబమూర్తి. సర్పంచులు వల్లాల మంగమ్మ, మెచ్చాసాయమ్మ,పాయం లలిత, ఈసాల సురేష్,కుంజా సుగనయ్య, ఎట్టి రమణ, బోడా కిషోర్, మాజీ ఆత్మకమిటి చైర్మెన్ మూతి క్రిష్ణ, నాయకులు పూనెం సురేందర్,తాటి భిక్షం,కాకటి భార్గవ్,కల్తీ పద్మ,రాఖ జానీ,అరెం కిరణ్,ప్రసన్న కుమార్ యాదవ్ తదితరులు పాల్గోన్నారు



## తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అంబలి పంపిణీ చేయడం

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 21**

అంబలి దాత బెల్లంపల్లికి చెందిన చేను రవికుమార్ న్యాయవాది నాన్న కీర్తిశేషులు చేను వెంకటి జ్ఞాపకార్థం వారి పేరు మీద అంబలి పంపిణీ చేయడం అయినది మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం అంబేద్కర్ చౌరస్తా మార్కెట్ ఏరియాలో భవన నిర్మాణ కార్మికులకు నిరు పేదలకు కూలీలకు ఆటో డ్రైవర్లకు బాటసారులకు చిరు వ్యాపారస్తులకు 500 మందికి పైగా ఉచితంగా అంబలి పంపిణీ చేయడం అయినది,ఈరోజుతో అంబలి పంపిణీ 57 వ రోజు దాతల సహకారంతో ప్రతిరోజు 12 గంటలకు అంబలి పంపిణీ చేయడం ద్వారా ప్రజల దాహాన్ని తీర్చే ప్రయత్నం చేస్తున్నాము దాతల సహకారంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు అధ్యక్షులు రంగ రామన్న కంటెవాడ నాగేష్ కుమార్, కజ్జం రమేష్ రత్నం, ఐలయ్య,మాదరబోయిన రాజేందర్, భోగ శ్రీనివాస్, కందుల సత్తయ్య, కుమ్మరి కుంట శ్రీనివాస్, చేను రవికుమార్ వారి కుటుంబ సభ్యులు వారి మిత్రబృందం తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మాసాయిపేట్ మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు పై మండల స్థాయి సమావేశం ఆర్డిఓ జయచంద్ర రెడ్డి

**( వంజరపు ఎల్లం ప్రజాతీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) మే 21**

మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో గురువారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జై చంద్ర రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అవసరమైతే ప్రైవేటు వెహికల్స్ ఉపయోగించుకోవాలని గన్ని బ్యాగులు ధాన్యంపై కప్పడానికి తరపులిన్లు అందుబాటులో ఉంచాలని,,హమాలీలను పెంచాలని రైస్ మిల్ ఓనర్లకు సూచించారు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మనోధైర్యాన్ని తెలుపాలని కోరారు.అనంతరం మాసాయిపేట గోశాల వద్ద ఉన్న వెంకట సాయి రైస్ మిల్ తనిఖీ చేసి తగిన సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విగ్నేశ్వర్, ఎమ్మార్వో జ్ఞానోజోతి, ఆర్ఐ ధన్సింగ్, మండల జిపిఓ లు, పంచాయతీ సెక్రటరీలు, ధాన్యం కొనుగోలు సెంటర్ ఇన్చార్జీలు మరియు రైస్ మిల్ ఓనర్స్ పాల్గొన్నారు.

## పెన్షన్ అప్ గ్రేడ్ ను సద్వినియోగం చేసుకోవాలి

### 49 డివిజన్ కార్పొరేటర్ ఏన్నం లక్ష్మీ ప్రకాష్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మే 21**



కరీంనగర్ నగరపాలక సంస్థ 49 డివిజన్ ప్రజలకు సంబదించిన పెన్షన్స్ అప్గ్రేడ్ కార్యక్రమాన్ని గురువారం స్థానిక కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మి ప్రకాష్ మాట్లాడుతూ పెన్షన్ అప్గ్రేడ్ కార్యక్రమం జూన్ 15 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. డివిజన్ లో పెన్షన్ తీసుకుంటున్న వారందరూ తప్పకుండా ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ తీసుకుని వార్డ్ ఆఫీసర్ ,సంబధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రతి రోజు ఉదయం 9:00 గంటల నుండి 12:00 వరకు పెన్షన్ అప్గ్రేడ్ చేయించుకోవచ్చని తెలిపారు. పెన్షన్ అప్ గ్రేడ్ టీం కార్పొరేటర్ కార్యాలయం, సనాతన దర్మం సేవా సమితి లో అందుబాటులో ఉంటారని తెలిపారు. గురువారం దాదాపు 100 మంది వరకు పెన్షన్ లను వార్డు ఆఫీసర్ మండే శిరీష అప్డేట్ చేశారు. ఈ కార్యక్రమంలో లంబు సుధాకర్ రెడ్డి గాధగోని రమేష్ ఉమారాణి విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవో ఎన్ శారదమ్మ ను సన్మానించిన కల్వకోల్ సర్పంచ్ లక్ష్మమ్మ రవి

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే. 21**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ మహేశ్వరం మండల పరిషత్ అధికారి. ఎంపీడీవో శారదమ్మను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలు పరిష్కారం అభివృద్ధి కార్య క్రమాల అమలు తాగునీరు రహదారులు వంటి మౌలిక సదుపాయాలు మెరుగు దలకు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు ఎంపీడీవో శారదమ్మ మాట్లాడుతూ.. మండల్ పరిషత్ నుండి తమ వంతు సహకారం గ్రామానికి అందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు కల్వకోలు గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ తెలియజేశారు.

# దేశ ఆధునీకరణకు రాజీవ్ గాంధీ కృషి అమోఘం

### రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**హుస్నాబాద్ మే 21 ప్రజాతీర్పు**



హుస్నాబాద్ మండలంలోని కిషన్ నగర్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంక చందు ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంక చందు మాట్లాడుతూ.... దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి విశేష సేవలు అందించారని తెలిపారు. దేశంలో కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి పునాది వేసి భారతదేశాన్ని ఆధునిక సాంకేతిక దిశగా తీసుకెళ్లారని అన్నారు. యువతకు ఓటు హక్కు కల్పిస్తూ ఓటు వయస్సును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. అలాగే పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి కృషి చేసి గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. విద్యా రంగంలో నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు అవకాశాలు కల్పించారని చెప్పారు. దేశ సమైక్యత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేసిన దూరదృష్టి నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. అనంతరం ఆయన మరణం దేశానికి తీరని లోటని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు పోలు సంపత్, సర్పంచులు వేల్పుల సంపత్, ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షులు బొమ్మగాని రాజు, హుస్నాబాద్ ఏం సి డైరెక్టర్స్ బొంగుని శ్రీనివాస్, పోతుగంటి బాలయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేన్న రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు అలుఓజు కుమారస్వామి, పంపర సంపత్, సంఘ శ్రీధర్, బెజ్జంకి బాబు, గాలిపల్లి శ్రీనివాస్, కొడముంచు మహేందర్, రమేష్ నాయక్, పోగుల రాజకుమార్, లోకిని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళి

**(వై యాదగిరి ప్రజా తీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే. 21**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఘనపురం రాజు ఆధ్వర్యంలో.. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళి అర్పించారు ప్రధానమంత్రిగా దేశాన్ని సాంకేతికంగా ఎంతో ముందుకు నడిపిన ప్రజలలో తనదైన ముద్ర వేసిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి ని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు ఈ యొక్క కార్యక్రమంలో.. మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, చిన్న తుప్పర గ్రామ సర్పంచ్ రాజు గొల్లూరి, మహేశ్వరం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, సుభాన్ పూర్ గ్రామ ఉపసర్పంచ్ కుమార్ యాదవ్, నాగారం గ్రామ మాజీ సర్పంచ్ కావాలి దశరథ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కొత్తపల్లి సిద్ధులు గౌడ్, అన్వర్ ఖాన్, గాజులపల్లి నరసింహ, మహమ్మద్ జావిద్ పటేల్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని ఘన నివాళి నివాళులర్పించారు

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 21**



రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సంచాలకులు జి.వి. శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సహకార అధికారి సత్యనారాయణ, డి.సి.ఎం.ఎస్., రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రవాణా గుత్తేదారులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని, ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా రైతుల వివరాలు స్పష్టంగా ట్యాబ్ లలో నమోదు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు, నిల్వ, కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలింపు, కొనుగోలు కేంద్రాలలో రైతులకు మౌలిక వసతుల కల్పన ఇతర ప్రతి అంశంపై అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, హమాలీల అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం జైపూర్ మండలం షెట్ పల్లి లో ఏర్పాటు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, మండల కేంద్రంలోని సుముఖ రైస్ మిల్లు గోదాములను సందర్శించి ధాన్యం దిగుమతి, సి ఎం ఆర్ ప్రక్రియ పరిశీలించారు.

## కరీంనగర్ కార్పొరేషన్ కు నిధుల వరద

### యూసీఎఫ్ కింద 840 కోట్ల విలువైన పనులకు ఆమోదం

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మే 21**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు నిధుల వరద రానుంది. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) స్కీం కింద కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం రూ.840 కోట్ల విలువైన పనులకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ మేరకే కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ కార్యదర్శి హీరాలాల్ మిశ్రా నుండి తాజాగా రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ అందింది. ఈ నిధులతో కరీంనగర్ లో స్కై వాక్ లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు, మోడల్ రోడ్లను నిర్మించనున్నారు. డ్రైయిన్లను పునరుద్దరించనున్నారు. వరద నీటి నివారణ చర్యలకు సంబంధించిన కార్యక్రమాలను అమలు చేయనున్నారు. మొత్తంగా ఈ నిధులు సద్వినియోగమైతే కరీంనగర్ రూపురేఖలే మారబోతున్నాయి. హైదరాబాద్ తరువాత అధునాతన సౌకర్యాలు కరీంనగర్ లో అందుబాటులోకి రానున్నాయి. ఇక పనుల వారీగా పరిశీలిస్తే పట్టణ రవాణా మెరుగుదలకు మోడల్ రోడ్లు, జంక్షన్ల అభివృద్ధి, స్కైవాక్లు, నాన్-మోటరైజ్డ్ ట్రాన్స్పోర్ట్ సదుపాయాలతోపాటు ఫుట్ ఓవర్ బ్రిడ్జల నిర్మాణం,అభివృద్ధి కోసం రూ. 630 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించగా ఆ ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదం తెలిపింది. అలాగే డ్రెయిన్ల పునరుద్దరణ, వరద నివారణ చర్యల కోసం రూ.130 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించగా ఆమోదం లభించింది. సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణకు 80 కోట్లకు ఆమోదం తెలిపింది. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కు చెందిన అపెక్స్ కమిటీ ఈనెల 11న ఢిల్లీలో సమావేశమై ఈ ప్రతిపాదనలకు సూత్రప్రాయంగా ఆమోదం తెలపడంతోపాటు కమిటీ ఆదేశాల మేరకు గత శనివారం నాడు కేంద్ర అధికారుల బృందం కరీంనగర్ లో పర్యటించి వెళ్లిన విషయం తెలిసిందే. తాజాగా ఆయా ప్రతిపాదనలకు తుది ఆమోదం తెలపడం గమనార్హం.

**పట్టుపట్టి యూసీఎఫ్ నిధులను సాధించుకున్న బండి సంజయ్**

తొలుత రాష్ట్ర ప్రభుత్వం పంపిన యూసీఎఫ్ ప్రతిపాదనల జాబితాలో కరీంనగర్ లేదు. వరంగల్ కార్పొరేషన్ ప్రతిపాదనలను మాత్రమే యూసీఎఫ్ స్కీంలో చేర్చారు. ఖమ్మం- వరంగల్- కరీంనగర్ కారిడార్ ను కూడా ఈ స్కీంలో చేర్చారు. అందులో భాగంగా ఆయా ప్రతిపాదనలకు సంబంధించి డీపీఆర్ (సమగ్ర ప్రాజెక్టు నివేదిక)ను కూడా కేంద్రానికి పంపారు. ఈ విషయం తెలుసుకున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను సైతం యూసీఎఫ్ జాబితాలో చేర్చాల్సిందేనని పట్టుపట్టారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కరీంనగర్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్న వెంటనే కరీంనగర్ అభివృద్ధి, ఆధునీకరణలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాలకు సంబంధించి ఆగమేఘాల మీద ప్రతిపాదనలు రూపొందించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రానికి పంపారు. ఇదే అంశంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ లను కలిసి ఈ ప్రతిపాదనలను ఆమోదించాలని కోరారు. పలుమార్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతోనూ చర్చించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కరీంనగర్ ప్రతిపాదనలను ఆమోదించాలంటూ పట్టుపట్టారు. బండి సంజయ్ పట్టుదల నేపథ్యంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ నుండి వచ్చిన 3 ప్రతిపాదనలకు యూసీఎఫ్ నేషనల్ అపెక్స్ కమిటీ ఆమోదం తెలిపింది. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) స్కీంలో భాగంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు రూ.840 కోట్ల నిధుల మంజూరు కావడంపట్ల కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ కార్పొరేటర్లు హర్షం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ లకు ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్ కు ఇంత పెద్ద ఎత్తున నిధులు రావడం వెనుక కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ క్రుషి మర్చిపోలేనిదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒత్తడి తేవడంతోపాటు కేంద్రాన్ని ఒప్పించి యూసీఎఫ్ జాబితాలో కరీంనగర్ ను చేర్పించి ఆయా ప్రతిపాదనలకు ఆమోదింప జేయడంలో బండి సంజయ్ ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు.

## నీట్ లీకేజీపై నిలదీత.. ఎన్టీఏ అధికారులను ప్రశ్నించిన పార్లమెంటరీ కమిటీ

### కొన్ని ప్రశ్నలు మాత్రమే బయటకు వచ్చాయన్న డీజీ

నీట్ యూజీ ప్రశ్నపత్రం ఎలా లీక్ అయ్యిందంటూ జాతీయ పరీక్షల సంస్థ (ఎన్టీఏ) ఉన్నత అధికారులను పార్లమెంటరీ కమిటీ ఎంపీలు నిలదీశారు. తమ వ్యవస్థ ద్వారా ఆ పేపర్ లీకేజీ జరగ లేదని, దీనిపై సీబీఐ దర్యాప్తు చేస్తున్నదని ఎన్టీఏ డీజీ తెలిపారు. విద్యుత్, మహిళ, యువత, క్రీడా శాఖలపై నియమించిన పార్లమెంటరీ కమిటీ నీట్ ప్రశ్న పత్రం లీకేజీపై ఎన్టీఏ, కేంద్ర విద్యా శాఖకు చెందిన ఎడ్యుకేషన్ కార్యదర్శి వినీత్ జోషి సహా పలువురు అధికారులను గురువారం నాటి సమావేశానికి పిలిపించింది.

# బంగారు గొలుసు చోరీ.... నిందితుని పట్టివేత

- చోరీ కేసును 90 నిమిషాల్లోనే చేదించిన పోలీసులు
- పలువురి ప్రశంసలందుకుంటున్న పోలీసులు.... సీపీ అభినందన

**హుస్నాబాద్ మే 21 ప్రజాతీర్పు**



చాకచక్యం ప్రదర్శించిన హుస్నాబాద్ పోలీసులు కేవలం 90 నిమిషాల్లోనే కేసును చేదించి నిందితున్ని పట్టుకొని అధికారుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. హుస్నాబాద్ ఏసిపి సదానందం ఈ కేసు కు సంబంధించి విలేకరుల సమావేశంలో చోరీ కేసు వివరాలు వెల్లడించారు. నిందితుడు అల్లెపు కృష్ణ అనే వ్యక్తి ఐలేని లక్ష్మి(76) వృద్ధురాలు బస్ స్టాండ్ ముందున్న గాయత్రి బ్యాంకు వద్ద ఉండడం గమనించి నెలకు రూ. 4000 పెన్షన్ ఇస్తానని నమ్మించాడు. బ్యాంకులో ఎంతమంది లైన్ లో ఉన్నారో చూసి వస్తానని చెప్పి బ్యాంకు వద్దకు వెళ్లి వచ్చి వృద్ధురాలితో, బ్యాంకులో వేరే వ్యక్తికి ఫోటో గురించి పుస్తెలతాడు కావాలి నువ్వు పుస్తెలతాడు( బంగారు గొలుసు ) ఇస్తే ఫోటో దిగిన తర్వాత తెచ్చి ఇస్తానని చెబుతూనే వృద్ధురాలు లక్ష్మి మెడలో నుంచి రెండున్నర తులాల బంగారు చైన్ తీసుకొని పరారయ్యాడు. ఎంతకు తిరిగి రాకపోయేసరికి తేరుకున్న వృద్ధురాలు స్థానికులకు విషయం చెప్పింది. దీంతో వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా అప్రమత్తమయ్యారు. ఘటనా స్థలానికి ఎస్సై లక్ష్మారెడ్డి కానిస్టేబుల్ నరేష్ చేరుకొని సీసీ ఫుటేజీ ఇమేజ్ ను గుర్తించారు. వెంటనే సీసీఎస్ ఇన్స్పెక్టర్ పెండ్యాల దేవేందర్ మరియు వారి బృందం రంగంలోకి దిగి నేర స్థలంలో ఉన్న సీసీ ఫుటేజ్ ను నిర్దేశించి కేవలం ఒకటిన్నర గంటల వ్యవధిలోని హుస్నాబాద్ బస్టాండ్ వద్ద నిందితుడైన అల్లెపు కృష్ణను విజయవంతంగా అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసును హుస్నాబాద్ ఏసీపీ సదానందం పర్యవేక్షణలో అత్యంత వేగంగా పర్యవేక్షించి నిందితుడిని పట్టుకున్న సీసీఎస్ ఇన్స్పెక్టర్లు పెండ్యాల దేవేందర్, రవీందర్, సీసీ ఎస్ ఎస్ ఐ తిరుపతి,హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, నగేష్ మరియు హుస్నాబాద్ కానిస్టేబుల్ నరేష్ లను సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ అభినందించారు.

# సరస్వతి అంత్య పుష్కరాలు ఘనంగా ప్రారంభం

- కాళేశ్వరం త్రివేణి సంగమంలో వేద మంత్రోచ్చారణల మధ్య పుష్కరాలకు శ్రీకారం

**మంథని కాళేశ్వరం, మే-21(ప్రజాతీర్పు)**



“ప్రణీత వరదా వైణ్య గౌతమీచ సరస్వతి॥ సద్యః పంచ వహం త్యత్ర ప్రయాగా త్కోటి శోధికం॥” అనే శ్లోక పఠనాలతో కాళేశ్వరం త్రివేణి సంగమం గురువారం వేద మంత్రోచ్చారణలతో మారుమ్రోగింది. దక్షిణాది రాష్ట్రాల్లోనే ఏకైక క్షేత్రంగా అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి నది సంగమంలో గురువారం ఉదయం 5.43 గంటలకు సరస్వతి అంత్య పుష్కరాలు లాంఛనంగా ప్రారంభమయ్యాయి. వేకువజామునే త్రివేణి సంగమ తీరాన సరస్వతి నదికి పుష్కరుడిని ఆహ్వానించే కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. త్రివేణి సంగమ క్షేత్రం, త్రిలింగ క్షేత్రంగా పేరొందిన కాళేశ్వరం ఈ అరుదైన ఆధ్యాత్మిక ఘట్టానికి వేదికగా నిలిచింది. ఇప్పటి వరకు సంప్రదాయ పరంగా నిర్వహించబడిన సరస్వతి అంత్య పుష్కరాలు ఈ సారి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. గోదావరి, ప్రాణహిత నదులు కలిసే ప్రాంతంలో అంతర్వాహినిగా సరస్వతి నది ఉద్భవించిన ప్రాంతంలో ఉదయం 5.43 గంటలకు పుష్కరాలు ప్రారంభమయ్యాయి. గోదావరి పుష్కరాల సమయంలో వీఐపీ ఘాట్‌గా ఉపయోగించిన సరస్వతి ఘాట్‌లో ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆయన సతీమణి శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, మల్‌రెడ్డి రంగారెడ్డి, ట్రేడింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి తదితరులు త్రివేణి సంగమ క్షేత్రంలో జరిగిన సరస్వతి అంత్య పుష్కరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. విఘ్నాధిపతి అయిన వినాయకుడికి తొలి పూజలు నిర్వహించిన అనంతరం సరస్వతి నది అంత్య పుష్కర మహోత్సవాలకు అంకురార్పణ చేశారు. అత్యంత అరుదైన సరస్వతి పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు కూడా ప్రారంభమయ్యాయి. కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామి తొలి పుష్కర స్నానం ఆచరించారు. ఈ సందర్భంగా వేద పండితులు సరస్వతి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి, శుభానంద దేవి, సరస్వతి మాత ఆలయాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పుష్కరాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, ఎస్పీ నేతృత్వంలోని జిల్లా యంత్రాంగం గత కొన్ని రోజులుగా అవిశ్రాంతంగా శ్రమించి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి పుష్కర స్నానాలు ఆచరించి చదువుల తల్లి సరస్వతి మాత ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు.

# చెన్నై ఖేల్ ఖతం.. 89 రన్స్ తేడాతో టైటాన్స్ చేతిలో చిత్తు

## గుజరాత్ ఆల్‌రౌండ్ షో





ఐదుసార్లు చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ కథ ముగిసింది. గుజరాత్ టైటాన్స్ కొట్టిన ఆఖరి పంచ్‌కు 19వ సీజన్‌లో లీగ్ దశలోనే ఇంటిదారి పట్టింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో తేలిపోయిన ఆ జట్టు గురువారం జరిగిన తమ ఆఖరి మ్యాచ్‌లో 89 పరుగుల తేడాతో టైటాన్స్ చేతిలో చిత్తయింది. దాంతో సాంకేతికంగా మాత్రమే రేసులో ఉన్న చెన్నై ఆశలు పూర్తిగా ఆవిరయ్యాయి. మరోవైపు వరుసగా ఐదు విజయాల తర్వాత గత పోరులో కోల్‌కతా చేతిలో ఓడిన టైటాన్స్.. సీఎస్కేపై భారీ విజయంతో రెండో స్థానాన్ని పదిలం చేసుకుంది. తొలుత సాయి సుదర్శన్ (53 బంతుల్లో 7ఫోర్లు, 4సిక్సర్లతో 84), కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (37 బంతుల్లో 7ఫోర్లు, 3సిక్సర్లతో 64), బట్లర్(27 బంతుల్లో 5ఫోర్లు, 4సిక్సర్లతో 57 నాటౌట్), అర్ధసెంచరీలతో గుజరాత్ 20 ఓవర్లలో 229/4 స్కోరు చేసింది. అనంతరం మహ్మద్ సిరాజ్ (3/26), రబాడ (3/32), రషీద్ ఖాన్ (3/18) బౌలింగ్ దెబ్బకు సీఎస్కే 13.4 ఓవర్లలో 140 రన్స్‌కే ఆలౌటైంది. శివం దూబే (17 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 47) తప్ప మిగతా బ్యాటర్లు నిరాశపరిచారు. సిరాజ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

### సిరాజ్ దెబ్బ.. చెన్నై ధమాల్

భారీ లక్ష్య ఛేదనలో చెన్నై ఘోరంగా తడబడింది. కొత్త బాల్‌తో మహ్మద్ సిరాజ్ ఆ జట్టు టాపార్డర్ నడ్డి విరిచాడు. ఇన్నింగ్స్ తొలి బంతికే స్టార్ ఓపెనర్ సంజూ శాంసన్ (0)ను గోల్డెన్ డకౌట్ చేసిన తర్వాత సీఎస్కే కోలుకోలేకపోయింది. మూడో ఓవర్లో సిరాజ్ ఆ జట్టుకు డబుల్ షాకిచ్చాడు. రెండు సిక్సర్లు, ఓ ఫోర్‌తో ధాటిగా ఆడే ప్రయత్నం చేసిన కెప్టెన్ రుతురాజ్ (16)నుక్లీన్‌బౌల్డ్ చేయడంతో పాటు యంగ్ బ్యాటర్ ఉర్విల్ పటేల్ (0)ను డకౌట్ చేసి 29/3తో కష్టాల్లోకి నెట్టాడు.మరో ఓపెనర్ మాథ్యూ షార్ట్ (24) ఎదురుదాడికి దిగి కొన్ని భారీ షాట్లు కొట్టాడు. కానీ, ఆరో ఓవర్లో రబాడ దెబ్బకు అతను కూడా పెవిలియన్ చేరగా.. కాసేపటికే గిల్ కొట్టిన డైరెక్ట్ త్రోకు కార్తీక్ శర్మ (19) రనౌటవ్వడంతో చెన్నై 63 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి దిక్కుతోచని స్థితిలో నిలిచింది. ఈ దశలో హిట్టర్ శివం దూబే అనూహ్యంగా విజృంభించాడు. భారీ షాట్లతో ఫోర్లు, సిక్సర్లతో రెచ్చిపోయాడు. అర్షద్ ఖాన్ వేసిన తొమ్మిదో ఓవర్లో 6, 4,4 కొట్టిన అతను హోల్డర్‌ను 6.4,6తో శిక్షించాడు. రషీద్ బౌలింగ్‌లోనూ భారీ సిక్స్ కొట్టిన అతను మరో షాట్‌కు ట్రై చేసి గిల్ అందుకున్న మెరుపు క్యాచ్‌తో ఆరో వికెట్‌గా ఔటయ్యాడు. తన బౌలింగ్‌లో రెండు సిక్సర్లు, ఓ ఫోర్ రాబట్టిన అన్షుల్ కాంబోజ్ (19)తో పాటు డెవాల్డ్ బ్రెవిస్ (8)ను ఒకే ఓవర్లో ఔట్ చేసిన రషీద్ గుజరాత్ విజయం ఖాయం చేశాడు. 14వ ఓవరో మిగిలిన రెండు వికెట్లు పడగొట్టిన రబాడ మ్యాచ్ ముగించాడు.

### టాప్-3 తడాఖా

సూపర్ ఫామ్‌లో టైటాన్స్ టాపార్డర్ త్రయం సాయి సుదర్శన్, కెప్టెన్ గిల్, బట్లర్ మరోమారు బ్యాట్లు ఝులిపించారు. సుదర్శన్, గిల్ జట్టుకు అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. ఓవర్‌కు రన్‌రేట్ 10కి తగ్గకుండాబ్యాటింగ్ కొనసాగించారు. వరుసగా బౌండరీలు కొట్టడంతో పవర్‌ప్లే ముగిసే సరికి గుజరాత్ వికెట్ నష్టపోకుండా 62 పరుగులు చేసింది. బౌలింగ్ మార్పుగా నూర్ అహ్మద్ లక్ష్యంగా గిల్ రెండు భారీ సిక్స్‌లు బాది 23 బంతుల్లో అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. అప్పటి వరకు గిల్‌కు చక్కని సహకారం అందించిన సుదర్శన్ తన బ్యాటుకు పనిచేబుతూ కంబోజ్ బౌలింగ్‌లో ఫోర్, సిక్స్‌తో పోటీలోకి వచ్చాడు. ఈ జోడీని విడదేసేందుకు పార్ట్‌టైమ్ బౌలర్ శివమ్ దూబే ప్రయోగం కూడా బెడిసికొట్టింది. దూబే వేసిన 10వ ఓవర్‌లో సుదర్శన్ ఫోర్‌కు గిల్ మరో రెండు ఫోర్లు బాదటంతో 15 పరుగులు వచ్చి చేరాయి. ఈ క్రమంలో 35 బంతుల్లో సుదర్శన్ ఫిఫ్టీ అందుకోగా , జాన్సన్ 13వ ఓవర్‌లో దూబే సూపర్ క్యాచ్‌తో గిల్ ఔటయ్యాడు.



# కన్నాల జెడ్పీహెచ్‌ఎస్‌లో అంగన్‌వాడీ మాతృ కమిటీల ఉమ్మడి సమావేశం

- విద్యార్థుల సంఖ్య పెంపు ప్రభుత్వ విద్యపై అవగాహనకు కార్యాచరణ

**మంథని, మే-21(ప్రజాతీర్పు)**

మంథని మండలంలోని కన్నాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం ఉదయం అంగన్‌వాడీ మరియు మాతృ కమిటీ సభ్యుల ఉమ్మడి అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశానికి ప్రధానోపాధ్యాయుడు ఎన్. హరి ప్రసాద్ అధ్యక్షత వహించగా, గ్రామ సర్పంచ్ జి. గట్టయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు కె. శ్రీనివాస్ పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది. సమావేశంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపు, ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్యపై గ్రామస్థుల్లో విస్తృత అవగాహన కల్పించడం వంటి పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాబోయే విద్యాసంవత్సరానికి కొత్త అడ్మిషన్లను భారీగా పెంచేందుకు అంగన్‌వాడీ, మాతృ కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న డిజిటల్ విద్య, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన పథకం ప్రాధాన్యతను ప్రతి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు సమన్వయంతో పనిచేసి కన్నాల పాఠశాలను జిల్లాలోనే ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్‌వాడీ నిర్వాహకులు, మాతృ కమిటీ ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్నికి అహుతి అయిన వరి

- కష్టపడ్డ ఫలితం కన్నీటి మాయం
- బోరు సామగ్రి దగ్ధం రైతన్నను ఆదుకునేది ఎవరు

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట)మే 21**



అనంతారం గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదం పలువురు రైతులను తీవ్ర నష్టంలోకి నెట్టింది.గ్రామానికి చెందిన కైరి పరుశురాం సాగు చేసిన సుమారు ఒక ఎకరం వరి పంట మంటల్లో పూర్తిగా దగ్ధమైంది.పక్కనే ఉన్న పొలం వైపు నుంచి వచ్చిన మంటలు వేగంగా వ్యాపించి పంటను కాల్చివేశాయి.అంతటితో ఆగకుండా పొలంలో ఉన్న స్టాటర్లు,బోరు మోటార్,విద్యుత్ వైర్లు కూడా అగ్నికి ఆహుతయ్యాయి.కైరి పరుశురాంతో పాటు చుట్టుపక్కల ఉన్న మరో ఐదుగురు రైతు కుటుంబాలు కూడా ఈ అగ్నిప్రమాదంతో నష్టపోయాయి.దారవేణి దేవయ్యకు చెందిన వరి కుప్ప వేసుకున్న గడ్డి పూర్తిగా కాలిపోగా,దారవేణి ఎల్లయ్యకు చెందిన రెండు వరి కుప్పల గడ్డాలు మంటల్లో దగ్ధమయ్యాయి.అలాగే దారవేణి శ్రీనుకు చెందిన బోరు చాటర్లు,వోల్లాల మల్లయ్యకు చెందిన బోరు పైపులు కూడా కాలిపోయాయి.ఆరు నెలల పాటు కష్టపడి పండించిన పంటలు,కూడబెట్టుకున్న వ్యవసాయ సామగ్రి క్షణాల్లో బూడిద కావడంతో రైతులు ఆవేదనవ్యక్తంచేస్తున్నారు.ప్రభుత్వం స్పందించి నష్టాన్ని అంచనా వేసి బాధిత రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# ఏం పాట మావ.. యూట్యూబ్‌ను షేక్ చేస్తున్న ఫోక్ సాంగ్

సినిమా పాటలే కాదు ప్రస్తుతం ఎక్కడ చూసిన ఫోక్ సాంగ్స్ ఊపేస్తున్నాయి. అకేషన్ ఏదైనా ఫోక్ సాంగ్స్ ఉండాల్సిందే. చిన్న పెద్ద అని తేడా లేకుండా సాంగ్స్ కు విపరీతంగా వైబ్ అవుతున్నారు జనాలు. అలాగే ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఎన్నో రకాల ఫోక్ సాంగ్స్ తెరకెక్కిస్తున్నారు. ఇటీవల విడుదలైన సాంగ్స్ సినిమా సాంగ్స్ కు మించి క్రేజ్ సొంతం చేసుకుంటున్నాయి ఫోక్ సాంగ్స్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఇండస్ట్రీని ఊపేస్తున్నాయి ఫోక్ సాంగ్స్. సినిమా సాంగ్స్ తో పోల్చుకుంటే ఫోక్ సాంగ్స్ కు కూడా విపరీతమైన పాపులారిటీ వస్తుంది. ఇప్పటికే ఎన్నో రకాల ఫోక్ సాంగ్స్ యూట్యూబ్ లో తెగ వైరల్ అవుతున్నాయి. ఇప్పటికే చాలా ఫోక్ సాంగ్స్ ఇండస్ట్రీని ఉపేయడంతో పాటు పాన్ ఇండియా రేంజ్ లో క్రేజ్ సొంతం చేసుకుంటున్నాయి. ఫోక్ సాంగ్స్ లో రకరకాల జోనర్స్ కూడా ఉన్నాయి. ప్రేమగీతాలు, విరహగీతాలు, ఎమోషనల్ సాంగ్స్ యూట్యూబ్ లో ఆకట్టుకుంటున్నాయి. ఇక ఇప్పుడు ఓ ఫోక్ సాంగ్ యూట్యూబ్ ను షేక్ చేస్తుంది. డీజే సాంగ్స్ కూడా తెగ వైరల్ అవుతున్నాయి. ఈ సాంగ్ కూడా అలాంటిదే.. రాను బొంబాయికు రాను సాంగ్ తో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకున్నాడు రాము రాథోడ్. ఈ సాంగ్ లోనూ రాము రాథోడ్ అదరగొట్టాడు. ఈ సాంగ్ ఇటీవలే విడుదలైంది.. యూట్యూబ్ లో విడుదలైన కొన్ని గంటల్లోనే మిలియన్ కొద్దీ వ్యూస్ సొంతం చేసుకుంది. ఇది ఓ డీజే సాంగ్ ఈ సాంగ్ లో డాన్స్ అదిరిపోయింది. ఆ సాంగ్ ఏదో కాదు డీజే పిల్ల సాంగ్. రెండు వారల క్రితమే ఈ సాంగ్ విడులైంది. ఇప్పటికే 1.8 మిలియన్ వ్యూస్ సొంతం చేసుకుంది. ఈ సాంగ్ ను రాముజ్ రాథోడ్, వాగ్దేవి కలిసి ఆలపించారు. అలాగే రాము రాథోడ్, ప్రాచి కలిసి ఈ సాంగ్ లో స్టెప్పులేశారు. దేవ్ పవర్ ఈ సాంగ్ కు లిరిక్స్ రాశారు. మదీన్ ఎస్.కే ఈ సాంగ్ కు సంగీతం అందించారు. ఈ సాంగ్ లో రాముురాథోడ్ , ప్రాచి డాన్స్ తో అదరగొట్టారు. లిరిక్స్ కూడా భలే ఉన్నాయి.

# ‘పెద్ది’ కోసం జాన్వీ కపూర్ రెడీ అయిందిలా







# కోడి తెచ్చిన తంటా



రా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై బీవీఎస్ రవి నిర్మించిన సీరీస్ “మేము కాప్’లం’. ‘వికటన్’ఫేం ప్రదీప్ మద్దాలి దర్శకుడు. నాగబాబు ప్రధాన పాత్రధారి. గెటప్‌శ్రీను, రవితేజ సన్నిమాల కీలక పాత్రధారులు. నేటి నుంచి జీ 5లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానున్నది. గురువారం హైదరాబాద్‌లో ప్రివ్యూ ఈవెంట్‌ని నిర్వహించారు. ‘కోడి పోవడంతో దాన్ని పట్టుకునేందుకు ఇద్దరు పోలీసులు రంగంలోకి దిగుతారు. ఆ తర్వాత ఏం జరిగింది? అనేదే ఈ సినిమా కథ. గెటప్ శ్రీను, రవితేజ సన్నిమాల కాంబినేషన్ సీన్స్ పొట్టచెక్కలయ్యేలా నవ్విస్తాయి. నాగబాబు ఈ ప్రాజెక్ట్‌లోకి రావడంతో ఈ సిరీస్ స్థాయి పెరిగింది’ అని నిర్మాత బీవీఎస్ రవి అన్నారు. ఇంకా జీ5 ప్రతినిధి అనురాధ, డైరెక్టర్ ప్రదీప్ మద్దాలి, సంగీత దర్శకుడు సాకేత్ కొమండరి కూడా మాట్లాడారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020